

ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -185 | పేజీలు - 8 | వెల - 03/- | బుధవారం 14 అక్టోబర్ 2026

ఎన్నికల కమిషనర్లకు చట్టపరమైన రక్షణ

కేంద్రం, ఈసీకి సుప్రీంకోర్టు నోటీసులు!

కేంద్రం, ఎన్నికల సంఘం సమాధానాలు ఇవ్వాలని ఆదేశం

తదుపరి విచారణ నవంబర్ 2న జరిగే అవకాశం

2023 చట్టంలోని సెక్షన్ 16ను సవాల్ చేసిన ఏడీఆర్

రక్షణ వల్ల జవాబుదారీతనం తగ్గుతుందని ఏడీఆర్ వాదన

2లో.



దేశవ్యాప్త ఉద్యమం

ఓట్‌చోరీ వ్యతిరేక నిరసనలను రాష్ట్రాలకూ విస్తరిద్దాం

ఇండి కూటమి భేటీలో నిర్ణయం..

దేశవ్యాప్తంగా 5 రాష్ట్రాల్లో బహిరంగ సభలు

లక్ష్యాన్ని సాధించేదాకా పోరు: రాహుల్..

దసరా తర్వాత హైదరాబాద్‌లో సభ

మీడియాతో టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్..

2లో.




కాంగ్రెస్ కు మళ్లీ ఓటమే

ఢిల్లీలో నిరసనలతో దేశ ప్రజలందరి గొంతుక వినిపించినట్లు కాదు

సర్ వచ్చింది 2024లో..

కాంగ్రెస్ దశాబ్దాలుగా ఓడుతూ వస్తోంది

2029లోనూ ఘోర ఓటమే: అమిత్ షా




న్యూఢిల్లీ, అక్టోబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)
కాంగ్రెస్ పార్టీకి గ్రామాల్లో పట్టు లేదని, 2029 ఎన్నికల్లోనూ ఘోర పరాజయం తప్పదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. ఎన్నికల ప్రక్రియలను విమర్శించడం మాని, కాంగ్రెస్ పార్టీ తన వైఫల్యాలపై ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. సర్‌లో అక్రమాలు జరిగాయని, ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో.. ఇండియా కూటమి నేతలతో కలసి కొన్ని రోజులుగా రాహుల్ గాంధీ ఢిల్లీలో పెద్ద ఎత్తునమిగతాది 2లో...

నదుల అనుసంధానమే మన లక్ష్యం

ఏపీ, తమిళనాడు ముఖ్యమంత్రుల సమావేశం





గోదారి-కావేరి అనుసంధానంతోదక్షిణాది రాష్ట్రాలకు మేలు

తమిళనాడు సీఎం విజయ్‌కు చంద్రబాబు సూచన

ప్రధానితో తాను మాట్లాడుతున్నానని..మీరు కూడా కోరాలని వినతి

ఉండవల్లి నివాసంలో 25 నిమిషాలు భేటీ

6 నెలలకోసారి 2 రాష్ట్రాల సీఎస్‌ల భేటీకి నిర్ణయం

తర్వాత ఉభయులూ కలిసి దసరా ఉత్సవ్‌కు హాజరు

అనుసంధానంపై చర్చించేందుకే వచ్చా

మీ ఆతిథ్యానికి కృతజ్ఞతలు: తమిళనాడు సీఎం

అమరావతి, అక్టోబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)
గోదావరి–కావేరి నదుల అనుసంధానంతోనే దక్షిణాది రాష్ట్రాలకు మేలు జరుగుతుందని, ఇందుకోసం ఆంధ్రప్రదేశ్, తమిళనాడు చేతులు కలపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ రాష్ట్ర సీఎం జోసెఫ్ విజయ్‌తో అన్నారు. నదుల అనుసంధానం, తమిళనాడు రాజధాని చెన్నై నగరానికి తెలుగుగంగ నుంచి తాగునీటి సరఫరాను మిగతాది 2లో...

2,721 టీచర్ పోస్టులకు డీఎస్సీ

ఆంధ్రప్రదేశ్‌లో 2,721 టీచర్ పోస్టులకు షార్ట్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల

సాధారణ పాఠశాలల్లో 2,111, ప్రత్యేక విద్యలో 350 పోస్టుల భర్తీకి ప్రకటన

మూడు వారాల్లో పూర్తిస్థాయి నోటిఫికేషన్ జారీ చేయనున్న విద్యాశాఖ

డిసెంబర్ 2026లో ఉపాధ్యాయ నియామక పరీక్ష నిర్వహించే అవకాశం



అక్టోబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)
ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. మొత్తం 2,721 టీచర్ పోస్టుల భర్తీ కోసం జిల్లా ఎంపిక కమిటీ (డీఎస్సీ) షార్ట్ నోటిఫికేషన్‌ను మంగళవారం విడుదల చేసింది. మిగతాది 2లో...


రహదారుల బలోపేతంతోనే గ్రామాల అభివృద్ధి

: ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

ఆత్మకూరులో రూ.8.91 కోట్లతో అభివృద్ధి చేసిన నాలుగు లేన్ల బైపాస్ రహదారి ప్రారంభం

వాయుపుత్ర మార్గ్‌గా నామకరణం.. వర్చువల్‌గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి

ఆత్మకూరు, అక్టోబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)
రహదారుల బలోపేతంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని, గ్రామీణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.
ఆత్మకూరు ప్రజల చిరకాల స్వప్నమైన ఎన్‌హెచ్-67 నుంచి ఆత్మకూరు బైపాస్ వరకుమిగతాది 2లో...



ఏపీ సిద్ధం

స్థానిక పోరుకు నేడు షెడ్యూల్ విడుదల

ఏపీలో స్థానిక సమరానికి మోగిన నగారా!

మూడు దశల్లో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు!

తొలి విడతలో మున్సిపల్ ఎన్నికలు

గెజిట్ నోటిఫికేషన్ల తర్వాతే ప్రకటన అంటున్న ఎస్ఈసీ పునేఠా

50 శాతం పరిమితికి లోబడే రిజర్వేషన్లను ఖరారు చేసిన ప్రభుత్వం

బీసీలకు 34 శాతం కోటా పెంపు ఉత్తర్వులను కొట్టివేసిన హైకోర్టు

ప్రభుత్వ పిటిషన్‌ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు



అక్టోబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)
ఆంధ్రప్రదేశ్‌లో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలకు మార్గం సుగమమైంది. ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) షెడ్యూల్‌ను ఖరారు చేసింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా బుధవారం ఉదయం 11:30 గంటలకు విజయవాడలో మీడియా సమావేశం నిర్వహించి, పూర్తి షెడ్యూల్‌ను అధికారికంగా విడుదల చేయనున్నారు. దీంతో రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం నెలకొంది.మొత్తం మూడు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నట్టు తెలుస్తోంది. తొలి విడతలో పట్టణ స్థానిక సంస్థలైన మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహిస్తారు. దీనికి సంబంధించిన నోటిఫికేషన్‌ను కూడా బుధవారమే విడుదల చేసే అవకాశాలున్నాయి. మిగతాది 2లో...

మూసీ పునరుజ్జీవానికి ముందడుగు

టెండర్లు ఆహ్వానించిన ఎంఆర్‌డీసీఎల్ -2 ప్యాకేజీల్లో పనులు చేపట్టేలా చర్యలు

హైదరాబాద్ సిటీ, అక్టోబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)
మూసీనది పునరుజ్జీవ ప్రాజెక్టుకు ముందడుగు పడింది. ప్రాజెక్టు మొదటి దశ పనులకు ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) నుంచి క్లియరెన్స్ వచ్చింది. దీంతో.. మూసీ రివర్ ఫ్రంట్ డెవల్‌పమెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్‌డీసీఎల్) ఆధ్వర్యంలో.. మొదటి దశలో 21 కిలోమీటర్ల మేరమిగతాది 2లో...



జడ్పీ రిజర్వేషన్లు ఖరారు

28లో బీసీలకు 6, ఎస్సీ-5, ఎస్టీ-3

బీసీలకు- శ్రీకాకుళం, విశాఖ, విజయనగరం, అనకాపల్లి, అనంతపురం, కర్నూలు

ఎస్సీలకు - కోనసీమ, ఎన్టీఆర్, గుంటూరు,ప్రకాశం, తిరుపతి

ఎస్టీలకు -అల్లూరి, మన్యం, పోలవరం

జనరల్‌కు -కాకినాడ, తూర్పు, పశ్చిమ, ఏలూరు,కృష్ణా, పల్నాడు, బాపట్ల, మార్కాపురం, నెల్లూరు, నంద్యాల, అన్నమయ్య, కడప, సత్యసాయి, చిత్తూరు

2లో.



విదేశీ శక్తులతో కలిసి కమ్యూనిస్టుల కుట్ర

కమ్యూనిస్టులు, కాంగ్రెస్ కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయని కిషన్ రెడ్డి ఆరోపణ

వారి ధర్నాల వల్లే ఢిల్లీ మార్కెట్లు దెబ్బతిన్నాయని వ్యాఖ్య

పండుగ సీజన్‌లో చిన్న వ్యాపారులను నష్టపరుస్తున్నారన్న కేంద్రమంత్రి



2లో.

మిగతా2లో...

నదుల అనుసంధానమే మన లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)

కోరేందుకు తమ పబ్లిక్ వర్క్స్, క్రీడల మంత్రి ఆధవ్ అర్జున, తమిళనాడు సీఎస్ ఎం.సాయికుమార్, ఉన్నతాధికారులతో కలసి విజయ్ మంగళవారం సాయంత్రం రాజధాని అమరావతికి వచ్చారు. ఉండవల్లి నివాసంలో ఆయనకు చంద్రబాబు, మంత్రులు లోకేశ్, నిమ్మల రామానాయుడు ఎదురేగి ఘన స్వాగతం పలికారు. తర్వాత విజయ్‌కు చంద్రబాబు ప్రత్యేకంగా తేనీటి విందు ఇచ్చారు. ఈ సందర్భంగా గోదావరి–కావేరి అనుసంధానంపై చర్చించారు.

'ఈ నదులను అనుసంధానించాలని ప్రధాని మోదీని నేను కోరుతున్నాను. తమిళనాడు ప్రజల తరఫున మీరూ అభ్యర్థించండి. ఈ విషయంలో రెండు రాష్ట్రాలూ చేతులు కలపాలి. గోదావరి–కావేరి అనుసంధాన పథకంతో దక్షిణాది రాష్ట్రాల నీటి కొరత తీరుతుంది. దీనిని అమలు చేసే సత్తా మోదీకే ఉంది. రాష్ట్రాలు వేరైనా ప్రజా సమస్యలపై ఎప్పుడూ తమిళనాడుతో ఆంధ్రప్రదేశ్ గళం కలుపుతూనే ఉంది. చెన్నైకి తాగునీటి సరఫరా కోసం ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ సమక్షంలో ఏపీ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర సీఎంలు చేసుకున్న ఒప్పందాన్ని గౌరవిస్తాం. చెన్నై దాహార్తి తీర్చడానికి నాటి సీఎంలు ఎన్‌టీఆర్, ఎంజీఆర్ కూడా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆ ఒప్పందాలపై గౌరవంతోనే ఎల్‌నినో సమయంలోనూ 4.08 టీఎంసీలను చెన్నైకి ఇచ్చాం' అని చంద్రబాబు తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌పై ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉందని.. తాగునీటికే ప్రాధాన్యం ఇస్తున్నామని.. పంటలకు సాగునీరు అందించలేకపోయామని చంద్రబాబు తమిళనాడు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పుడు నైరుతి రుతుపవనాల ప్రభావంతో వర్షాలు కురిస్తే చెన్నై తాగునీటి అవసరాల కోసం నీరు అందించగలుగుతామని తెలిపారు. 'ఈ ఏడాది తీవ్ర కరువు నెలకొన్న పరిస్థితుల్లోనూ కండలేరుకు కృష్ణా జలాలు చేరకున్నా.. చెన్నై తాగునీటికి ప్రాధాన్యమిస్తూ 4.08 టీఎంసీలిచ్చాం' అని గుర్తుచేశారు. అయితే రెండున్నర టీఎంసీలే వచ్చాయని తమిళనాడు సీఎస్ చెప్పారు.

జల వనరుల శాఖ ప్రత్యేక సీఎస్ శశిభూషణ్ కుమార్ జోక్యం చేసుకుని.. 4.08 టీఎంసీలూ ఇచ్చామని ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మరో 2–3 టీఎంసీలు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. చెన్నై తాగునీటి సమస్యపై ఆరు నెలలకోసారి ఇరు రాష్ట్రాల సీఎస్‌లూ సమావేశం కావాలని నిర్ణయించారు. 25 నిమిషాల పాటు సీఎంల భేటీ సాగగా.. ఆద్యంతం విజయ్ మౌనంగా ఉన్నారు. ఆఖర్లో వెళ్తూ వెళ్తూ చెన్నైకి తాగునీరు కోరుతూ చంద్రబాబుకు లేఖ అందజేశారు. ఈ భేటీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రిపై తమిళనాడు సీఎం విజయ్.. కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు



తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ మంగళవారం విజయవాడలో పర్యటించారు. ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన ఆయన, ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు.

చెన్నై నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న ఆయన, అక్కడి నుంచి నేరుగా ఇంద్రకీలాద్రికి బయలుదేరారు. ఆలయానికి చేరుకున్న సీఎం విజయ్‌కు అర్చకులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారిని దర్శించుకోగా, పండితులు వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలను అందజేశారు.విజయ్ ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి రాష్ట్రానికి రావడంతో విజయవాడ నగరంలో కోలాహలం నెలకొంది. ఆయన రాకను తెలుసుకున్న అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో గన్నవరం విమానాశ్రయానికి తరలివచ్చారు. ఆయన కాన్వాయ్‌ను అనుసరిస్తూ అభిమానులు తమ ఉత్సాహాన్ని చాటుకున్నారు.

జడ్పీ రిజర్వేషన్లు ఖరారు

అమరావతి, అక్టోబరు 13

రాష్ట్రంలోని మొత్తం 28 జిల్లాల జడ్పీ చైర్‌పర్సన్ పదవులకు ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేసింది. రాష్ట్ర పంచాయతీరాజ్ చట్టం (1994) నిబంధనలు పాటిస్తూ కచ్చితంగా 50 శాతం.. అంటే 14 చైర్‌పర్సన్ స్థానాలను మహిళలకే కేటాయించారు. ఈ మేరకు పంచాయతీరాజ్–గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ మంగళవారం అధికారికంగా గెజెట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఎస్టీ, ఎస్సీ, బీసీ, జనరల్ (అన్ రిజర్వ్‌డ్) విభాగాల వారీగా మహిళలకు పదవులు కేటాయించారు. 8 జిల్లాలను జనరల్ మహిళలకు, 3 జిల్లాలను బీసీ మహిళలకు, 2 జిల్లాలను ఎస్సీ మహిళలకు, ఒక జిల్లాను ఎస్టీ మహిళకు నిర్దేశించారు. తాజా రిజర్వేషన్ల ఖరారు కోసం.. విశ్రాంత ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏర్పాటుచేసిన డేడికేటెడ్ కమిషన్ ఇచ్చిన నివేదికను రాష్ట్రప్రభుత్వం ఆమోదించింది. దీని ప్రకారం జడ్పీ చైర్‌పర్సన్ పదవుల్లో బీసీల రిజర్వేషన్‌ను 23.08 శాతంగా స్థిరీకరించి.. 28 జిల్లాల్లో 7 స్థానాలను బీసీలకు (3 బీసీ మహిళ, 4 బీసీ జనరల్) కేటాయించారు. తద్వారా న్యాయపరమైన అడ్డంకులు లేకుండా బీసీలకు రాజకీయ భాగస్వామ్యం లభించింది. ఎస్సీలకు 5, ఎస్టీలకు 3 స్థానాలు కేటాయించారు. చట్టపరమైన నిబంధనలు పాటిస్తూనే అటు సామాజిక వర్గాలకు, ఇటు మహిళా ప్రాతినిధ్యానికి సమ ప్రాధాన్యమిస్తూ ప్రభుత్వం వ్యూహాత్మక సమతుల్యత సాధించినట్లు స్పష్టమవుతోంది.

2,721 టీచర్ పోస్టులకు డీఎస్సీ

(మొదటి పేజి తరువాయి)

దీంతో రాష్ట్రంలోని వేలాది మంది అభ్యర్థులలో కొత్త ఉత్సాహం నెలకొంది.

2026 అక్టోబర్ 13న విడుదలైన నోటిఫికేషన్ ద్వారా సాధారణ పాఠశాలల్లో సెకండరీ గ్రేడ్ టీచర్, స్కూల్ అసిస్టెంట్ కేటగిరీలలో 2,111 పోస్టులను భర్తీ చేయనున్నారు. వీటితో పాటు స్పెషల్ ఎడ్యుకేషన్ విభాగంలో కేటగిరీలలో మరో 350 పోస్టులను, సొసైటీస్ కేటగిరీలో 260 పోస్టులను కూడా భర్తీ చేయనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. పోస్టుల వారీగా ఖాళీలు, రిజర్వేషన్ల వివరాలు, ఇతర ముఖ్య సమాచారంతో కూడిన పూర్తిస్థాయి నోటిఫికేషన్‌ను మరో మూడు వారాల్లో విడుదల చేసే అవకాశం ఉంది.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌కు అనుగుణంగా, స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులోకి రాకముందే ఈ ప్రకటన వెలువడింది. పూర్తి నోటిఫికేషన్ తర్వాత ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానుంది.

దేశవ్యాప్త ఉద్యమం

ఓట్‌చోరీ వ్యతిరేక నిరసనలను రాష్ట్రాలకూ విస్తరిద్దాం

ఇండి కూటమి భేటీలో నిర్ణయం..

న్యూఢిల్లీ,అక్టోబర్ 13 (రిపబ్లిక్ న్యూస్) ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం తాము చేస్తున్న పోరాటాన్ని.. ఒక తార్కిక ముగింపునకు వచ్చే వరకూ కొనసాగించాలని ఇండి కూటమి నిర్ణయించింది. ఓట్ చోరీకి వ్యతిరేకంగా ఇప్పటి వరకూ దేశ రాజధానిలో పలు నిరసన ప్రదర్శనలు నిర్వహించిన ఆ కూటమి.. తమ కార్యాచరణ ప్రణాళికను రాష్ట్రాలకు కూడా విస్తరించాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. మంగళవారం ఇక్కడ రాహుల్ గాంధీ నివాసంలో జరిగిన సమావేశంలో.. ఇండి కూటమి నేతలు, విద్యార్థి నాయకులు, పౌర సమాజానికి చెందిన నేతలు పాల్గొని, పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఓట్ చోరీకి వ్యతిరేకంగా సోమవారం ఢిల్లీలో కనీవినీ ఎరుగని రీతిలో పెద్దఎత్తున నిర్వహించిన నిరసన ప్రదర్శన ఘన విజయం సాధించడం పట్ల వారు హర్షం వ్యక్తంచేశారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో జరుగుతున్న అక్రమాలను, అర్హులైన ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తున్న విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని నిశ్చయించారు. ఆందోళనలను రాష్ట్రాలకు విస్తరించే ప్రణాళికలో భాగంగా తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల్లో ఇండి కూటమి నేతలతో పెద్ద ఎత్తున బహిరంగ సభలు కూడా నిర్వహించాలని నిర్ణయించింది. అందులో భాగంగా దసరా పండుగ తర్వాత హైదరాబాద్ వేదికగా భారీ మార్చ్, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సభ నిర్వహణ తేదీ, ఇతర వివరాలను ఇండి కూటమి అగ్రనేతలు త్వరలోనే ఖరారు చేస్తారని చెప్పారు. అయితే.. ఈ నెల 25–26 తేదీల్లో ఆ సభను నిర్వహించే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

కాంగ్రెస్ కు మళ్లీ ఓటమే

(మొదటి పేజి తరువాయి)

నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతెలిసిందే. దీంతో మంగళవారం అమిత్‌షా ఢిల్లీలో విలేకరులతో మాట్లాడిన సందర్భంగా, రాహుల్ వ్యవహార శైలిపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి గ్రామాల్లో ఉనికే లేదన్నారు. ప్రతిపక్ష నేతలను, కార్యకర్తలను సమీకరించి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)కు వ్యతిరేకంగా ఢిల్లీలో నిరసనలు నిర్వహించినంత మాత్రాన దేశ ప్రజలందరి గొంతుక వినిపించినట్లు కాదన్నారు. దేశ ప్రజల గొంతుక అన్నది పొలాలు, పల్లెలు, కొండలు, అడవులు, నదీ తీరాల్లోనూ వినిపిస్తుందంటూ.. ఆ ప్రాంతాల్లో కాంగ్రెస్ ఉనికి నామమాత్రమేనని, దాదాపు లేనేలేదన్న విషయాన్ని ఆ పార్టీ అర్థం చేసుకోవాలన్నారు. సర్ 2024లోనే అమల్లోకి వచ్చిందని.. కానీ, కాంగ్రెస్ పార్టీ అంతకుముందు నుంచే వరుసగా ఎన్నికల్లో ఓటమి పాలవుతూ వచ్చిందని గుర్తు చేశారు.

2029 ఎన్నికల్లోనూ కాంగ్రెవీసకు ఘోర పరాజయం తప్పదన్నారు. వరుసగా నాలుగో విడత లోక్‌సభ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోనుందని జోస్యం చెప్పారు. గుజరాత్‌లో తాజాగా జరిగిన మూడు పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ 104కు గాను 90 చోట్ల విజయం సాధించిన అనంతరం అమిత్‌షా ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. గాంధీనగర్‌లో బీజేపీ ఓటు శాతం క్రితం ఎన్నికలతో పోలిస్తే 10 శాతం పెరిగినట్లు అమిత్‌షా చెప్పారు. ఈ ఫలితాలను ప్రధాని మోదీకి లభిస్తున్న నిరంతర ప్రజా మద్దతుకు నిదర్శనంగా పేర్కొన్నారు. 1985 నుంచి గుజరాత్‌లో కాంగ్రెస్ ఒక్క ఎన్నికల్లోనూ గెలవలేదని అమిత్‌షా గుర్తు చేశారు. త్రిపురలోనూ గత 33 ఏళ్లుగా కాంగ్రెవీసకు ముఖ్యమంత్రి ఎవరూ లేరన్నారు. అలాగే, బెంగాల్లోనూ 54 ఏళ్ల నుంచి ఒక్క ఎన్నికల్లోనూ కాంగ్రెస్ గెలవలేదన్న గణాంకాలను షా ఉదహరించారు. ఇక రాహుల్ నిర్వహిస్తున్న 'ఛాత్రోన్‌కీ గూంజ్' (విద్యార్థుల ప్రతిధ్వని) కార్యక్రమాన్ని అబద్ధాల ప్రతిధ్వనిగా అమిత్‌షా అభివర్ణించారు.

విదేశీ శక్తులతో కలిసి కమ్యూనిస్టుల కుట్ర

కమ్యూనిస్టులు, కాంగ్రెస్ కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయని కిషన్ రెడ్డి ఆరోపణ

వారి ధర్నాల వల్లే ఢిల్లీ మార్కెట్లు దెబ్బతిన్నాయని వ్యాఖ్య

పండుగ సీజన్‌లో చిన్న వ్యాపారులను నష్టపరుస్తున్నారన్న కేంద్రమంత్రి

అక్టోబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)

దేశంలో అరాచకం సృష్టించేందుకు కమ్యూనిస్టులు, కాంగ్రెస్ పార్టీలు విదేశీ శక్తులతో కలిసి కుట్ర పన్నుతున్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఢిల్లీలో నిరసనల పేరుతో ఈ పార్టీలు ఉద్దేశపూర్వకంగా దేశ ఆర్థిక వ్యవస్థను, శాంతిభద్రతలను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నాయని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన కిషన్ రెడ్డి... కమ్యూనిస్టుల పాత్రపై ప్రత్యేకంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. "కాంగ్రెస్, కమ్యూనిస్టులు చేస్తున్న ధర్నాల వల్ల ఢిల్లీ మార్కెట్ పూర్తిగా దెబ్బతింది. దసరా, దీపావళి వంటి పండుగ సీజన్‌లో చిన్న దుకాణదారులు సరుకులు తెచ్చుకోలేని దుస్థితిని కల్పించారు. కుట్రపూరితంగా ఢిల్లీ ప్రజల జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తూ వ్యాపారుల పొట్ట కొడుతున్నారు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ తన స్థాయిని మరిచి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.

రాహుల్ గాంధీ, కాంగ్రెస్, కమ్యూనిస్టులు ప్రజాస్వామ్య హక్కులను దుర్వినియోగం చేస్తూ దేశ ప్రతిష్టను మంటగలుపుతున్నారని విమర్శించారు. ప్రధాని మోడీ, అమిత్ షా, అజిత్ దోవల్‌ను లక్ష్యంగా చేసుకుని బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమకు అనుకూలంగా తీర్పులు రాలేదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కూడా గద్దె దిగమనడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని కిషన్ రెడ్డి దుయ్యబట్టారు. ప్రభుత్వంపై విమర్శలు చేయడంలో తప్పులేదని, కానీ రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేసేలా వ్యవహరించడం దారుణమని ఆయన పేర్కొన్నారు.

స్థానిక పోరుకు సిద్ధమవుతున్న ఏపీ..

(మొదటి పేజి తరువాయి)

రెండో విడతలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, ఆ తర్వాత మూడో విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ఎస్ఈసీ ప్రణాళిక సిద్ధం చేసినట్లు సమాచారం.

ఈ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని జిల్లాల నుంచి గెజిట్ నోటిఫికేషన్లు ఇప్పటికే ఎన్నికల సంఘానికి చేరాయి. దీంతో షెడ్యూల్ విడుదలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. బుధవారం ఉదయం 11.30 గంటలకు విజయవాడ ఎం.జీ. రోడ్డులోని నూతన హెచ్‌ఓడీ భవనంలో ఉన్న రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో కమిషనర్ పునేఠా ఈ వివరాలను మీడియాకు వెల్లడించనున్నారు. ఈ మేరకు ఎస్ఈసీ కార్యదర్శి మీడియాకు ఆహ్వానం పంపారు.ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమైంది. సంబంధిత ప్రభుత్వ శాఖలు గెజిట్ నోటిఫికేషన్లు జారీ చేసిన వెంటనే ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్ చంద్ర పునేఠా మంగళవారం స్పష్టం చేశారు. ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం తమ సంసిద్ధతను తెలియజేసిన తర్వాత ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళతామని ఆయన తెలిపారు. నేడు ఆయన 20 రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై ఎన్నికల నిర్వహణపై చర్చించారు.

సమావేశం అనంతరం పునేఠా మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికలను అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. సున్నితమైన, అత్యంత సున్నితమైన ప్రాంతాలలో పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. పోటీ చేసే అభ్యర్థులకు తగిన భద్రత కల్పించాలని రాజకీయ పార్టీలు కోరినట్లు ఆయన వెల్లడించారు. అభ్యర్థులకు కుల ధ్రువీకరణ పత్రాలను సకాలంలో జారీ చేయడంతో సహా పలు కీలక సూచనలను పార్టీల ప్రతినిధులు తమకు అందజేశారని పునేఠా వివరించారు.

రహదారుల బలోపేతంతోనే గ్రామాల అభివృద్ధి

(మొదటి పేజి తరువాయి)

రూ.8.91 కోట్లతో అభివృద్ధి చేసిన నాలుగు లేన్ల రహదారిని మంగళవారం మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు.

మంగళవారం ఉదయం ఆత్మకూరు అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారుఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ఆత్మకూరు ప్రజల చిరకాల స్వప్నం సాకారం కావడం సంతోషంగా ఉందన్నారు. మొత్తం 2.2 కిలోమీటర్ల మేర రహదారిని నాలుగు లేన్లుగా అభివృద్ధి చేయడంతో పాటు, ఆధునిక హంగులతో తీర్చిదిద్దే పనులు చేపట్టినట్లు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.6.31 కోట్లతో రహదారి విస్తరణ పనులు చేపట్టామని, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ నిధులతో మరో రూ.2.60 కోట్లతో సెంట్రల్ డివైడర్, వీధి దీపాలు, సుందరీకరణ తదితర పనులు చేపట్టినట్లు వివరించారు.

ఆత్మకూరు ప్రజలు జాతీయ రహదారిని చేరుకునేందుకు గతంలో ఇరుకైన రహదారి, గుంతల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొనేవారని, ముఖ్యంగా స్థానికులు, విద్యార్థులు, రైతులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ రహదారిని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. రహదారి సమీపంలోని ఆలయంలో కొలువైన 50 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని ఈ రహదారికి 'వాయుపుత్ర మార్గ్'గా నామకరణం చేస్తున్నట్లు వెల్లడించారు.

స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ గారు వర్చువల్‌గా ప్రారంభోత్సవంలో పాల్గొన్న సమయంలో అభిమానులు కేరింతలు, జేజేలతో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గార్ల సమక్షంలో రహదారి అభివృద్ధి, ప్రారంభోత్సవ కార్యక్రమం కోలాహలంగా సాగింది.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

ఎన్నికల కమిషనర్లకు చట్టపరమైన రక్షణ

అక్టోబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)

ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ), ఇతర ఎన్నికల కమిషనర్లకు చట్టం ద్వారా కల్పించిన విస్తృత న్యాయపరమైన రక్షణను సవాలు చేస్తూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై సుప్రీంకోర్టు మంగళవారం కేంద్ర ప్రభుత్వానికి, భారత ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. ఈ రక్షణ రాజ్యాంగంలోని సమానత్వ హక్కు, భావప్రకటన స్వేచ్ఛకు సంబంధించిన నిబంధనలకు విరుద్ధమని 'అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్' (ఏడీఆర్) తన పిటిషన్‌లో పేర్కొంది.సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై స్పందించింది. కేంద్రం, ఎన్నికల సంఘం తమ సమాధానాలను సమర్పించాలని ఆదేశించింది. తదుపరి విచారణను నవంబర్ 2న చేపట్టే అవకాశం ఉంది.

అసలు వివాదం ఏంటి?

2023లో తీసుకొచ్చిన చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఇతర ఎలక్షన్ కమిషనర్ల (నియామకం, సేవా నిబంధనలు, పదవీకాలం) చట్టంలోని సెక్షన్ 16 ఈ వివాదానికి కేంద్రంగా ఉంది. ఈ నిబంధన ప్రకారం.. ఎన్నికల ప్రధాన కమిషనర్‌గా లేదా ఎన్నికల కమిషనర్‌గా పనిచేసిన వ్యక్తి, తన అధికారిక విధుల నిర్వహణలో లేదా విధులు నిర్వహిస్తున్నట్లు భావించి చేసిన చర్యలు, మాట్లాడిన మాటలకు సంబంధించి ఆయనపై సివిల్, క్రిమినల్ కేసులను కోర్టులు స్వీకరించకూడదు. ఇప్పటికే కొనసాగుతున్న అలాంటి కేసులను కూడా కొనసాగించకూడదని ఈ సెక్షన్ పేర్కొంటోంది. ఈ రక్షణ విధుల్లో ఉన్నవారికే కాకుండా, గతంలో ఆ పదవుల్లో పనిచేసినవారికీ వర్తిస్తుంది. అయితే, ఈ నిబంధన రాజ్యాంగబద్ధతనే ఏడీఆర్ సవాలు చేసింది.

ఏడీఆర్ అభ్యంతరాలేంటి?

సెక్షన్ 16 రాజ్యాంగంలోని ఆర్టికల్ 14లోని సమానత్వ హక్కు, ఆర్టికల్ 19లోని స్వేచ్ఛకు సంబంధించిన హక్కులను ఉల్లంఘిస్తోందని ఏడీఆర్ వాదిస్తోంది. ఎన్నికల కమిషనర్లకు ఇంత విస్తృత రక్షణ కల్పించడం వల్ల వారి చర్యలపై జవాబుదారీతనం తగ్గుతుందని పిటిషన్‌లో పేర్కొంది. అధికార దుర్వినియోగం లేదా అవినీతికి సంబంధించిన ఆరోపణలపై న్యాయపరమైన పరిశీలనకు అడ్డంకులు ఏర్పడే అవకాశం ఉందని అభ్యంతరం వ్యక్తం చేసింది.

ఎన్నికల సంఘం అధికారాలపైనా మరో పిటిషన్

ఎన్నికల సంఘం పనితీరు, దాని అధికారాల వినియోగంపై కూడా సుప్రీంకోర్టులో వేర్వేరు పిటిషన్లు విచారణకు వస్తున్నాయి. ప్రస్తుత సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఎన్నికల సంఘానికి చెందిన అధికారాలను వ్యక్తిగతంగా వినియోగించగలరా లేదా ఆ సంస్థ తరఫున ఏకపక్షంగా వ్యవహరించగలరా అనే అంశంపై దాఖలైన మరో పిటిషన్‌పై కూడా అక్టోబర్ 5న ధర్మాసనం కేంద్రానికి, ఎన్నికల సంఘానికి, ముగ్గురు ఎన్నికల కమిషనర్లకు నోటీసులు జారీ చేసింది.రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల నిర్వహణపై పర్యవేక్షణ, ఆదేశాలు, నియంత్రణాధికారాలు ఎన్నికల సంఘం అనే సంస్థకు ఉంటాయని పిటిషనర్ వాదించారు.

మూసీ పునరుజ్జీవానికి ముందడుగు

(మొదటి పేజి తరువాయి)

అభివృద్ధి పనులు రెండు ప్యాకేజీల్లో చేపట్టేందుకు టెండర్లను పిలిచారు. గురువారం నుంచి టెండర్ డాక్యుమెంట్లు ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. టెండర్ దాఖలుకు తుదిగడువు నవంబరు 26. నవంబరు నెలాఖరుకల్లా.. అర్హత కలిగిన సంస్థలను ఎంపిక చేసే అవకాశాలున్నాయి.

కాగా.. రెండు ప్యాకేజీల్లో భాగంగా మూసీనది ప్రక్షాళన, బఫర్ జోన్ సుందరీకరణ పనులను చేపట్టడంతోపాటు, రోడ్లు తదితర మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయనున్నారు. హిమాయత్ సాగర్ నుంచి బాపుఘాట్ వరకు గల ఈసా నదిపై 9.8కిలోమీటర్ల ప్రాంతాన్ని జోన్ –1ఏ కింద.. అలాగే గండిపేట నుంచి బాపుఘాట్ వరకు గల 11.2 కిలోమీటర్ల మూసీనది ప్రాంతాన్ని జోన్ 1బీ కింద అభివృద్ధి చేయనున్నారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్టును వీ ఆకారంలో చేపట్టనున్నారు. మొదటి దశ పనులకు రూ.7,345 కోట్ల దాకా (ప్యాకేజీ–1 పనులకు రూ.3,232.01 కోట్లు, ప్యాకేజీ–2 పనులకు రూ.4,113.11 కోట్లు) ఖర్చవుతుందని అంచనా.

జోన్ –1ఏ పనుల్లో భాగంగా.. నదిని శుభ్రం చేయడం, వరద నివారణ పనులు, రిటైనింగ్ గోడలు, రీవర్ ఎంబ్యాంక్‌మెంట్ల నిర్మాణం, రోడ్లు, బ్రిడ్జిలు, యుటిలిటీ కారిడార్, వర్షపునీటి డ్రైనేజీ, సీడీ పనులు, ట్రంక్ సీవర్ మెయిన్ లైన్లు, రబ్బర్ డ్యామ్స్ పనులు చేపట్టడంతో పాటు ఐదేళ్ల పాటు ఆపరేషనల్ మెయింటెనెన్స్ నిమిత్తం టెండర్లను ఆహ్వానించారు. జోన్ 1బీలో.. ప్యాకేజీ–1 మాదిరిగా పనులు చేపట్టడంతో పాటు ఐదేళ్లపాటు ఆపరేషనల్ మెయింటనెన్స్ బాధ్యతలు నిర్వహించాలి. అదనంగా ఔటర్‌పై ఐకానిక్ కేబుల్ స్టేడ్‌ను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.

పల్లె పండుగ 3.0తో గ్రామీణ అభివృద్ధికి కొత్త ఊపు

రుద్రవరంలో విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభించిన కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 13)
గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'పల్లె పండుగ 3.0' కార్యక్రమంలో భాగంగా కర్నూలు మండలం రుద్రవరం గ్రామంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ఆయన ప్రారంభించారు.
రాష్ట్రవ్యాప్తంగా రూ.11,085 కోట్లతో గ్రామీణ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా కోడుమూరు నియోజకవర్గ పరిధిలోని కోడుమూరు, సి.బెళగల్, గూడూరు మండలాల్లో రూ.7.65 కోట్లతో గ్రామీణ రహదారులు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు.
గ్రామాల అభివృద్ధి, రైతుల సంక్షేమం, ప్రజలకు మెరుగైన





మౌలిక వసతుల కల్పనకు పల్లె పండుగ 3.0 కార్యక్రమం దోహదపడుతుందని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో విలేజ్ హెల్త్ క్లినిక్‌లు కీలక పాత్ర పోషిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గ డీఈ కర్రెన్న, వైద్య సిబ్బంది, కర్నూలు మండల టీడీపీ కన్వీనర్ బుర్ర వెంకటేష్ నాయుడు, బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్‌చార్జులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నదుల్లో చెత్త వేస్తే జరిమానా తప్పదు!

కాలువలు, రహదారులు, బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు పడేస్తే చర్యలు

ప్రజారోగ్యానికి ముప్పు కలిగించే అపరిశుభ్రతను సహించేది లేదు..

నగర ప్రజలకు కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరిక

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 13)
నదులు, కాలువలు, నీటి ప్రవాహ మార్గాలు, బహిరంగ ప్రదేశాల్లో చెత్తాచెదారం వేస్తే జరిమానాలు తప్పవని కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరించారు. నగర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యతని, ప్రజారోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.
కర్నూలు నగరంలోని కేసీ కెనాల్ పరిధిలో ఉన్న వినాయక ఘాట్, రాజ్‌విహార్, వై. జంక్షన్, బిర్లా కాంపౌండ్ తదితర ప్రాంతాల్లో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో పరిశుభ్రతను పర్యవేక్షించి, పరిసరాల పరిశుభ్రత విషయంలో



ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

అపరిశుభ్రతతో ప్రజారోగ్యానికి ముప్పు
నదులు, కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర చెత్తను పడేయడం వల్ల నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడటమే కాకుండా పరిసరాలు కలుషితమవుతాయని కమిషనర్ పేర్కొన్నారు. చెత్త పేరుకుపోవడంతో దోమలు, ఈగలు వృద్ధి చెంది ప్రజలు వివిధ అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.
ప్రస్తుతం కేసీ కెనాల్‌లో నీటి ప్రవాహం లేని పరిస్థితుల్లో నిల్వ ఉన్న నీటిలో చెత్తాచెదారం వేయడం వల్ల ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. నగర ప్రజలు తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని సూచించారు.

కెమెరాలతో నిఘా.. ఉల్లంఘిస్తే జరిమానా
రోడ్ల పక్కన, బహిరంగ ప్రదేశాల్లో, నదులు, కాలువల్లో చెత్త వేసి పరిసరాలను కలుషితం చేసే వారిపై నిబంధనల ప్రకారం జరిమానాలు విధిస్తామని కమిషనర్ స్పష్టం చేశారు. ఇలాంటి చర్యలను గుర్తించి పర్యవేక్షించేందుకు కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పారిశుద్ధ్య నిబంధనలను ఉల్లంఘించే వారు చర్యలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.
కర్నూలు నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు నగరపాలక సంస్థ చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, నిర్ణీత విధానంలో పారవేయడం ద్వారా పరిశుభ్రమైన నగర నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఫరూక్, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

తల్లి, శిశు మరణాల నివారణలో ఆశా కార్యకర్తల పాత్ర కీలకం

గర్భిణులకు సకాలంలో వైద్య సేవలు అందేలా చూడాలి

ఆర్‌సీహెచ్ పోర్టల్‌లో వైద్య సేవల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 13)
తల్లి, బిడ్డల ఆరోగ్య పరిరక్షణతో పాటు మాతా శిశు మరణాల నివారణలో మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షణ అధికారి హేమలత సూచించారు. గడ్డ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశా డే నెలవారీ సమీక్షా సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. మహిళ గర్భం దాల్చిన వెంటనే అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, మాతా శిశు సంరక్షణ కార్డును అందజేయాలని సూచించారు. ఈ కార్డులో గర్భిణి ఆరోగ్య వివరాలతో పాటు, ప్రసవం అనంతరం శిశువు ఆరోగ్యానికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని నమోదు





చేయవచ్చని తెలిపారు. గర్భం దాల్చిన ప్రతి మహిళ వివరాలను నమోదు చేయడంతో పాటు, వారికి అవసరమైన వైద్య సేవలు సకాలంలో అందేలా ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. గర్భిణులకు అందించిన వైద్య సేవలు, పరీక్షలు, ఇతర ఆరోగ్య వివరాలను ఆర్‌సీహెచ్ (రిప్రొడక్టివ్ అండ్ చైల్డ్ హెల్త్) పోర్టల్‌లో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. జిల్లా టాస్క్‌ఫోర్స్ కార్యక్రమంలో భాగంగా డీపీఓ విజయ్ రాజు మాతా శిశు సంరక్షణ సేవలు, ఆర్‌సీహెచ్ పోర్టల్‌లో వివరాల నమోదు, గర్భిణులకు అందుతున్న వైద్య సేవలపై సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలకు సంబంధించిన వివిధ రికార్డులు, నివేదికలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సాత్విక, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ప్రాజెక్షనిస్ట్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి!

బ్యాలెట్ పేపర్ల ముద్రణ నుంచి పోలింగ్, కౌంటింగ్ వరకు ప్రతి దశ కీలకం

ఎన్నికల నియమావళి అమలు, భద్రత, సిబ్బంది శిక్షణపై ప్రత్యేక దృష్టి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 13)
స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలా సిద్ధంగా ఉండాలని, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణ నుంచి పోలింగ్, ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశను పర్యవేక్షిస్తూ, ఎలాంటి లోపాలకు తావులేకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని స్పష్టం చేశారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా నోడల్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎన్నికల సన్నద్ధత, బ్యాలెట్ పేపర్ల ముద్రణ, పోస్టల్ బ్యాలెట్ల నిర్వహణ, పోలింగ్ సిబ్బంది నియామకం, ఎన్నికల సామగ్రి, రవాణా, భద్రత, వెబ్‌కాస్టింగ్, నియంత్రణ గదుల ఏర్పాటు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు.

బ్యాలెట్ పేపర్ల ముద్రణలో అప్రమత్తత
కార్పొరేషన్లు, మున్సిపాలిటీల వారీగా పోటీ చేసే అభ్యర్థుల సంఖ్యను బట్టి అవసరమైన బ్యాలెట్ పేపర్లను ముందుగానే అంచనా వేయాలని కలెక్టర్ సూచించారు. వాటి ముద్రణ, నాణ్యత తనిఖీ, అభ్యర్థుల వివరాల





పరిశీలన, పంపిణీ, భద్రపరిచే ప్రక్రియల్లో ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలన్నారు. బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ పెట్టెలను తనిఖీ చేసి, అవసరమైన ఎన్నికల సామగ్రిని ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.
పోలింగ్ కేంద్రాల్లో బూత్ నంబర్లు, వార్డు నంబర్లు, ఎంఎస్‌పీ, ఎల్‌ఎస్‌పీ వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలని, ఎన్నికల సామగ్రిని నిర్ణీత సమయానికి పంపిణీ చేసేలా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు.

సిబ్బంది నియామకం.. శిక్షణకు ప్రాధాన్యం
పోలింగ్ సిబ్బంది కేటాయింపునకు జాతీయ సమాచార కేంద్రం (ఎన్ఐసీ) సాఫ్ట్‌వేర్ ద్వారా మూడు విడతల్లో యాదృచ్ఛిక కేటాయింపు ప్రక్రియ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన సిబ్బందికి అదనంగా 20 శాతం రిజర్వు సిబ్బందిని సిద్ధంగా ఉంచాలన్నారు. ఎన్నికల విధులు, బాధ్యతలు, పోలింగ్ నిర్వహణ విధానాలపై సిబ్బందికి సమగ్ర శిక్షణ ఇవ్వాలని సూచించారు.
పోలింగ్ నిర్వహణ వ్యవస్థ వినియోగం, వెబ్‌కాస్టింగ్, వాహనాల సమీకరణ, రవాణా సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి గుర్తింపు కార్డులు, వసతి, భోజన సదుపాయాలు కల్పించాలని, ఆదర్శ పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ నిబంధనల ప్రకారం పోస్టల్ బ్యాలెట్లు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వార్డుల వారీగా ఓటర్ల వివరాలను కచ్చితంగా నిర్ధారించి, అవసరమైన సిబ్బందిని కేటాయించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ల కేటాయింపు, నిర్వహణకు సంబంధించిన ప్రక్రియలను ఎన్నికల మార్గదర్శకాల మేరకు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

నియమావళి ఉల్లంఘనలపై నిఘా
ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే ఎగిరే తనిఖీ బృందాలు, స్థిర నిఘా బృందాలు, వీడియో నిఘా బృందాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్టంగా అమలయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. లైసెన్సు కలిగిన ఆయుధదారుల వివరాలను సమీక్షించాలని, మద్యం నిల్వలు, రోజువారీ విక్రయాలు, ఉత్పత్తి వివరాలను ఎక్సైజ్ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ నివేదికలు సమర్పించాలని సూచించారు.
అన్ని పోలింగ్ కేంద్రాలను అధికారులు ముందుగానే సందర్శించి తాగునీరు, మరుగుదొడ్లు, ర్యాంపులు, విద్యుత్, ఫర్నిచర్ వంటి మౌలిక సదుపాయాలను తనిఖీ చేయాలన్నారు. ఇంటర్నెట్ సదుపాయాన్ని పరిశీలించి, అవసరమైన చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల విధులకు ఆటంకాలు కలగకుండా రవాణా, భద్రతా ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు.

ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థ
ఎన్నికల నిర్వహణకు సంబంధించి నియంత్రణ గది నిర్వహణ, ఫిర్యాదుల పరిష్కారం, ఎన్నికల వ్యయ నియంత్రణ, సమాచార మాధ్యమాల నిర్వహణ తదితర అంశాలపై నోడల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించి, అవసరమైన నివేదికలను నిర్దేశిత గడువులోగా సమర్పించాలని ఆదేశించారు.

గడువులోగా కార్యాచరణ ప్రణాళిక : జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ప్రతి దశకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, నిర్దిష్ట గడువులోగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్లు, మున్సిపాలిటీల వారీగా బ్యాలెట్ పేపర్ల సంఖ్య, ముద్రణ, నాణ్యత తనిఖీ, పంపిణీ, భద్రతకు సంబంధించి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు.
నామినేషన్ల ఉపసంహరణ, బ్యాలెట్ పేపర్ల ముద్రణ, పోస్టల్ బ్యాలెట్ల నిర్వహణ, పోలింగ్, ఓట్ల లెక్కింపునకు సంబంధించిన గడువులను దృష్టిలో ఉంచుకుని అవసరమైన సిబ్బంది, సామగ్రిని సమకూర్చుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ తమకు అప్పగించిన బాధ్యతలను సకాలంలో పూర్తి చేయాలని, ఎన్నికల నిర్వహణలో ఎదురయ్యే సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు.
ఈ సమావేశంలో అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా, కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి సుధాకర్ రెడ్డి, వివిధ శాఖల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

దౌల్తాపురం గ్రామం నుండి 15 కుటుంబాలు

వైసీపీ నుండి టిడిపిలోకి చేరిక





చిప్పగిరి, అక్టోబర్, 13, (రిపబ్లిక్ న్యూస్) చిప్పగిరి మండలం దౌల్తాపురం గ్రామం నుండి మంగళవారం 15 కుటుంబాలు వైసీపీ నుండి టిడిపిలోకి ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి,రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్, ఆధ్వర్యంలో చేరారు, నాయకులు మాట్లాడుతూ ఆలూరు అభివృద్ధి చూసి పార్టీలోకి చేరడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మీనాక్షి నాయుడు, మండల కన్వీనర్ కొండా పురుషోత్తం, సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు, దౌల్తాపురం మేకల రామాంజనేయులు, క్లస్టర్ ప్రభాకర్, రామదుర్గం సోము నాయుడు, విద్యా కమిటీ చైర్మన్ కత్రిమల రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయికి కర్నూలు క్రీడాకారిణి ఎం. ఉషారాణి

ఎస్‌జీఎఫ్ గట్కా పోటీల్లో పతకం.. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి అభినందనలు



కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 13)రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ గట్కా పోటీల్లో ప్రతిభ కనబరిచి పతకం సాధించడంతో పాటు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన కర్నూలు క్రీడాకారిణి ఎం. ఉషారాణిని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి అభినందించారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో నిర్వహించిన ఈ పోటీల్లో ఉషారాణి ప్రతిభ చాటుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.క్రీడల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావడం కర్నూలు జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. రానున్న జాతీయ స్థాయి పోటీల్లోనూ ఉషారాణి విజయాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జిల్లా గట్కా సంఘం ప్రధాన కార్యదర్శి వజ్రరాజును కూడా అభినందించారు.

ప్రపంచ కెట్టిల్‌బెల్ ఛాంపియన్‌షిప్‌లో జీలానీ బాషా సత్తా

రెండు బంగారు పతకాలతో కర్నూలు జిల్లాకు కీర్తి ప్రతిష్ఠలు

యువ క్రీడాకారులకు జీలానీ బాషా విజయం స్ఫూర్తిదాయకం: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 13)
ప్రపంచ స్థాయి క్రీడా పోటీల్లో రెండు బంగారు పతకాలు సాధించి కర్నూలు జిల్లాకు గర్వకారణంగా నిలిచిన ఎస్. జీలానీ బాషాను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అభినందించారు. జీలానీ బాషా సాధించిన విజయం యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమని ఆమె పేర్కొన్నారు.న్యూఢిల్లీలో అక్టోబర్ 5 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించిన ఐయూకేఎల్ ప్రపంచ కెట్టిల్‌బెల్ ఛాంపియన్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరఫున పాల్గొన్న జీలానీ బాషా రెండు బంగారు పతకాలు సాధించి ప్రతిభ చాటారు. అంతర్జాతీయ స్థాయి పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి, కర్నూలు జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి జీలానీ బాషాను అభినందిస్తూ, క్రీడల్లో పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర సాధనతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆయన విజయం నిరూపిస్తోందన్నారు. యువ క్రీడాకారులు ఆయనను ఆదర్శంగా తీసుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సెట్కూరు సీఈఓ డాక్టర్ వేణుగోపాల్, క్రీడా అభివృద్ధి అధికారి భూపతి రావు పాల్గొన్నారు.



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 పథకం కింద మాజీ మావోయిస్టు కుటుంబానికి గృహ వసతి

నంద్యాల పట్టణంలోని నందమూరి నగర్‌లో కృష్ణవేణి నూతన గృహాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా







నంద్యాల బ్యూరో, అక్టోబరు 13 (రిపబ్లిక్ న్యూస్)
జనజీవన స్రవంతిలోకి వచ్చిన మాజీ మావోయిస్టు బోయ కృష్ణవేణికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 పథకం కింద ఇల్లు మంజూరైంది. నంద్యాల పట్టణంలోని నందమూరి నగర్‌లో నిర్మించిన ఆమె నూతన గృహాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 పథకం ద్వారా గృహ వసతి కల్పిస్తోందని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో సొంత ఇళ్లు లేని అర్హులైన కుటుంబాలకు సురక్షితమైన నివాస సదుపాయం కల్పించడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీడీ శ్రీహరి గోపాల్, డీఈ విజయ్ బాబు, ఏఈ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్‌పీడీసీఎల్ ఎస్ఈ తదితర అధికారులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

జిల్లాలో ఆరు మున్సిపాలిటీల వార్డుల రిజర్వేషన్ల ఖరారు

ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా రిజర్వేషన్ల కేటాయింపు

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి





నంద్యాల బ్యూరో, అక్టోబరు 13 (రిపబ్లిక్ న్యూస్)నంద్యాల జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఆరు మున్సిపాలిటీల పరిధిలోని వార్డుల రిజర్వేషన్ల ప్రక్రియను ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కమీషనర్ శేషన్న, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 38 ప్రకారం నిర్దేశిత నిబంధనలను అనుసరిస్తూ వార్డుల రిజర్వేషన్లను ఖరారు చేసినట్లు వెల్లడించారు. జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల్లో షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ), షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), వెనుకబడిన తరగతులు (బీసీ), మహిళలు, అన్‌రిజర్వుడ్ కేటగిరీల వారీగా వార్డుల రిజర్వేషన్లను నిర్ణయించినట్లు తెలిపారు. రిజర్వేషన్ల కేటాయింపు సందర్భంగా ఆయా కేటగిరీలకు వర్తించే నిబంధనలు, నిర్దేశిత శాతాలను పరిగణనలోకి తీసుకున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తదుపరి చర్యలను చేపట్టేటప్పుడు ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

జాతీయ స్థాయి గట్కా పోటీలకు కర్నూలు క్రీడాకారులు

రాష్ట్రస్థాయి పోటీల్లో రజత, కాంస్య పతకాలతో ప్రతిభ.. జాతీయ పోటీలకు ఆరుగురు ఎంపిక





కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 13)
రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ గట్కా ఛాంపియన్‌షిప్ పోటీల్లో కర్నూలు జిల్లా క్రీడాకారులు సత్తా చాటారు. వివిధ విభాగాల్లో రజత, కాంస్య పతకాలు సాధించి జిల్లా కీర్తిని చాటారు. ప్రతిభ కనబరిచిన ఆరుగురు క్రీడాకారులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 23 నుంచి 25వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయస్థాయి గట్కా పోటీల్లో వీరు పాల్గొననున్నారు.

అండర్-17 బాలికల విభాగంలో పతకాల పంట
అండర్–17 బాలికల సింగిల్ సోట్టి వ్యక్తిగత విభాగంలో ఎం. ఉషారాణి ద్వితీయ స్థానం సాధించి రజత పతకాన్ని గెలుచుకుంది. సింగిల్ సోట్టి టీమ్ ఈవెంట్‌లో జి. భువనేశ్వర్, షేక్ మౌలాబి, యు. దీక్షిత ద్వితీయ స్థానంలో నిలిచి రజత పతకాలు సాధించారు. ఫెర్రీ సోట్టి టీమ్ ఈవెంట్‌లో ఎన్. ఝాన్సీ, యు. అశ్విత, ఎం.టి. పద్మ తృతీయ స్థానాన్ని సాధించి కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు.

అండర్-19 విభాగంలోనూ మెరిసిన క్రీడాకారులు
అండర్–19 బాలికల సోట్టి టీమ్ ఈవెంట్‌లో బోయ వర్ష, టి. రోహిణి, ఎస్. అక్షయ రజత పతకాలు సాధించారు. అండర్–19 బాలుర సోట్టి టీమ్ ఈవెంట్‌లో ఎస్. షకీర్, ఎం.వి. కృష్ణ, ఎన్. సుమంత్ రజత పతకాలు గెలుచుకున్నారు.

జాతీయ పోటీలకు ఆరుగురు ఎంపిక
కర్నూలు జిల్లా నుంచి ఎం. ఉషారాణి (కేజీబీవీ నందవరం), షేక్ మౌలాబి (జడ్పీహెచ్ఎస్ ఉల్చాల), బోయ వర్ష (కేజీబీవీ ఆదోని), ఎస్.ఎం. ఆఫ్సాన్, పి. రామచంద్ర, ఎస్. షకీర్ జాతీయస్థాయి గట్కా పోటీలకు ఎంపికయ్యారు.
రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధించి జాతీయస్థాయికి ఎంపికైన క్రీడాకారులను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి బి. లక్ష్మయ్య, అరుణ, ఫిజికల్ డైరెక్టర్ శివ, కర్నూలు జిల్లా గట్కా కార్యదర్శి వజ్రరాజును జగ్గయ్యపేట ఎమ్మెల్యే రాజగోపాల్ శ్రీరామ్ తాతయ్య శాలువాతో సన్మానించారు. జాతీయస్థాయి పోటీల్లోనూ క్రీడాకారులు ప్రతిభ కనబరిచి మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

నంద్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో అంతర్జాతీయ విపత్తుల ప్రమాద తగ్గింపు దినోత్సవం నిర్వహణ







నంద్యాల బ్యూరో, అక్టోబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)
భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మై భారత్, నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో అంతర్జాతీయ విపత్తుల ప్రమాద తగ్గింపు దినోత్సవాన్ని పురస్కరించుకొని నంద్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. సురేఖ, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కిరణ్, జిల్లా అగ్నిమాపక అధికారి శంకర్ ప్రసాద్, ఎస్‌డీఆర్ఎఫ్ డీఎస్పీ వెంకట శివయ్య, ఎస్‌డీఆర్ఎఫ్ ఎస్ఐ రాధాకృష్ణ పాల్గొని విద్యార్థులకు విలువైన సందేశాలు అందించారు. విపత్తులను ఎదుర్కొనేందుకు ముందస్తు సన్నద్ధత, అప్రమత్తత, అగ్ని ప్రమాదాల నివారణ, అత్యవసర పరిస్థితుల్లో పాటించాల్సిన భద్రతా చర్యల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం జిల్లా అగ్నిమాపక శాఖ, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు ప్రత్యక్ష మాక్ డ్రిల్‌లు, రక్షణ చర్యల ప్రదర్శనలు నిర్వహించాయి. అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సురక్షితంగా బయటకు వెళ్లే విధానాలు, అత్యవసర సమయాల్లో స్పందించే పద్ధతులపై విద్యార్థులకు ప్రాయోగిక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విపత్తుల ప్రమాద తగ్గింపు అంశంపై నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు మరియు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులను మై భారత్ బృందం శాలువాలు/సత్కార కార్యక్రమం ద్వారా ఘనంగా సన్మానించింది. విపత్తుల సమయంలో ప్రాణనష్టం, ఆస్తి నష్టాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, యువత ఈ సందేశాన్ని తమ కుటుంబాలకు, సమాజానికి చేరవేయాలని ఈ కార్యక్రమం ద్వారా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, జిల్లా అగ్నిమాపక శాఖ, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు, విద్యార్థులకు మై భారత్, నంద్యాల జిల్లా తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

శ్రీ చంద్ర ఘంట దుర్గా... నమోస్తుతే...!

- సింహ వాహనంపై శ్రీ చంద్ర ఘంట దుర్గ...!
- మహానందిలో మహా వైభవంగా మూడో రోజు శరన్నవరాత్రి ఉత్సవాలు
- ఉదయం నుంచి రాత్రి వరకు విశేష పూజలు
- అమ్మవారికి చిన్నారుల నృత్యాంజలి









మహానంది, అక్టోబర్ 13, (రిపబ్లిక్ న్యూస్)
ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న మహానంది దేవస్థానంలో శ్రీ కామేశ్వరి శరన్నవరాత్రి దసరా ఉత్సవాలు మహా వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ మౌళీశ్వర రెడ్డి, ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు రవిశంకర్ అవధాని, అర్చకులు, ఋత్విక్కులు ఉదయం నుంచి రాత్రి వరకు విశేష పూజలు నిర్వహించారు. గణపతి పూజ, పుణ్యాహవాచనం, శత చండీ యాగం, నవ వరణార్చన, సామూహిక కుంకుమ అర్చనలు, బలిహరణ పూజలతో పాటు ఉభయ దాతలకు తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమాను జరిపారు.

శ్రీ అన్నపూర్ణాదేవిగా శ్రీ కామేశ్వరీ దేవి:
మహానంది క్షేత్రంలో కొలువైన మూలమూర్తి శ్రీ కామేశ్వరీ దేవి అమ్మవారు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు ఉదయం నుంచి శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అన్నపూర్ణాదేవి ఆరాధనతో ఇతరులకు అన్నదానం చేసే భాగ్యాన్ని పొందుతారని, అమ్మవారి దర్శనం ద్వారా ఆహారానికి ఎలాంటి లోటు ఉండదని వేద పండితులు రవిశంకర్ అవధాని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

సింహ వాహనంపై శ్రీ చంద్ర ఘంట దుర్గ:
నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి శ్రీ కామేశ్వరీ దేవి అమ్మవారు శ్రీ చంద్ర ఘంట దుర్గ అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. నుదిటిన చంద్రుడు గంట ఆకారంలో ఉండటం చేత అమ్మవారికి శ్రీ చంద్ర ఘంట దుర్గ అని పేరు వచ్చినట్లు ఆలయ వేద పండితులు రవిశంకర్ అవధాని తెలిపారు. అమ్మవారిని సింహ వాహనంపై కొలువు చేసి సహస్ర దీపాలంకరణ పూజల అనంతరం మహా మంగళ హారతులు, కూష్మాండబలి, బలిహరణ, తదితర శాస్త్రోక్త పూజల తర్వాత అమ్మవారికి మాడవీధుల్లో ఉత్సవం చేపట్టారు. ఆలయ వేద పండితులు, అర్చకులు, ధర్మకర్తల మండలి సభ్యులు, ఉభయ దాతలు, అధికారులు ఉత్సవం వెంట పాల్గొన్నారు. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించి శ్రీ చంద్ర ఘంట దుర్గా పాహిమాం... రక్షమాం అంటూ ప్రణమిల్లారు. మహానంది గ్రామానికి చెందిన పలువురు చిన్నారులు అమ్మవారి ఉత్సవమూర్తి ఎదుట నృత్య ప్రదర్శనలు చేసి భక్తులను అలరించారు. ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన పూజా కార్యక్రమాల్లో ఆలయ ఏఈఓ ఎరమల మధు, సూపరింటెండెంట్లు అంబటి శశిధర్ రెడ్డి, పి. సుబ్బారెడ్డి, నీలకంఠేశ్వర రాజు, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆటోనగర్ సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది.

..రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.



నంద్యాల అక్టోబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)
నంద్యాల పట్టణ సమగ్ర ప్రగతితో పాటు పారిశ్రామిక, వాణిజ్య ప్రాంతాల ఆధునీకరణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు . మంగళవారం నంద్యాల ఆటోనగర్ పరిధిలో 'హైబ్రిడ్ యాన్యుటీ మోడల్' (హెచ్.ఏ.ఎమ్) పథకం కింద రూ. 18.00 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు మంత్రి ఫరూక్ ఘనంగా భూమిపూజ చేసి, శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ.. నంద్యాల ఆటోనగర్‌ను ఆధునిక హంగులతో, వ్యాపార-పారిశ్రామిక వర్గాలకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. నాణ్యమైన అంతర్గత, ప్రధాన తారు/సీసీ రహదారుల నిర్మాణం, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, భద్రత కోసం సెంట్రల్ మీడియన్ల ఏర్పాటు, రాత్రి వేళల్లో రాకపోకలకు ఇబ్బంది లేకుండా అత్యాధునిక సెంట్రల్ స్ట్రీట్ లైటింగ్ (వీధి దీపాలు), పర్యావరణ పరిరక్షణ, ఆహ్లాదం కోసం పార్కుల ఆధునీకరణ, సుందరీకరణ పనులుచేపట్టనున్నట్లు తెలిపారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ ద్వారా పనులు వేగవంతంగా, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో పూర్తవుతాయని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను, కాంట్రాక్టర్లను మంత్రి ఫరూక్ ఆదేశించారు. నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు, ఆటోనగర్ కార్మికులకు, వ్యాపారులకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, ఆటోనగర్ ప్రెసిడెంట్ జాకీర్, పబ్బతి వేణు, ఉడుమాల్పురం కళ్యాణ్, లోకేష్, గఫార్,నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, ఆటోనగర్ అసోసియేషన్ ప్రతినిధులు, ప్రముఖులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888

బెస్తలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలి

మేయర్ పదవి,ఐదు కార్పొరేటర్ స్థానాలు కేటాయించాలి -మాజీ అధ్యక్షుడు కె.వి. రమణ

రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయి -అవకాశం కల్పించకపోతే స్వతంత్రంగా పోటీ చేస్తాం

అనంతపురం ప్రతినిధి, అక్టోబర్ 13,(రిపబ్లిక్ న్యూస్):
రాష్ట్రవ్యాప్తంగా జనాభా పరంగా గణనీయమైన సంఖ్యలో ఉన్న బెస్త సామాజికవర్గానికి రాజకీయంగా తగిన ప్రాధాన్యం కల్పించాలని బెస్త సంఘం నాయకులు డిమాండ్ చేశారు. తరతరాలుగా రాజకీయ పార్టీలు తమను ఓటు బ్యాంకుగానే ఉపయోగించుకుంటున్నాయని, పదవుల కేటాయింపు విషయంలో మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు.

బెస్తలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం దక్కడం లేదు

అనంతపురంలో బెస్త సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంఘం మాజీ అధ్యక్షుడు కె.వి. రమణ మాట్లాడారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాలతోపాటు గ్రేటర్ రాయలసీమ పరిధిలోనూ బెస్త సామాజికవర్గ ప్రజలు గణనీయంగా ఉన్నారని, అయినప్పటికీ చట్టసభల్లో ప్రాతినిధ్యం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చైర్మన్, మేయర్, కార్పొరేటర్ పదవులు కోరితే జనాభా తక్కువగా ఉందనే సాకుతో పక్కన పెడుతున్నారని విమర్శించారు. సుమారు 20 వేల ఓట్లు ఉన్న తమ సామాజికవర్గానికి తగిన రాజకీయ ప్రాధాన్యం ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు.

అనంతపురంలో తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలి

బెస్త సామాజికవర్గానికి అనంతపురం నగరంలో రాజకీయ అవకాశాలు కల్పించాలని కె.వి. రమణ డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లలో బెస్తలకు న్యాయం చేయాలని, ఐదు కార్పొరేటర్ స్థానాలతోపాటు మేయర్ పదవిని కేటాయించాలని కోరారు. గత 75 ఏళ్లలో పుట్టపర్తి చైర్మన్



పదవికి మాత్రమే అవకాశం దక్కిందని పేర్కొన్నారు. తమ సామాజికవర్గ సమస్యలను చట్టసభల్లో ప్రస్తావించేందుకు రాజకీయ ప్రాతినిధ్యం అవసరమన్నారు.రిజర్వేషన్ల అమలు, ఎన్నికల ప్రక్రియలో తమకు న్యాయం జరగడం లేదని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం బెస్తలకు రాజకీయ అవకాశాలు కల్పించడంపై సానుకూలంగా స్పందించడం లేదని విమర్శించారు. తమ డిమాండ్లను పట్టించుకోకపోతే స్వతంత్ర అభ్యర్థులుగా ఎన్నికల బరిలో నిలుస్తామని స్పష్టం చేశారు.

చేపల హరికి మేయర్ అవకాశం కల్పించాలి

బెస్త సామాజికవర్గానికి చెందిన చేపల హరికి మేయర్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయురాలు, సంఘం నాయకురాలు జి. రాజేశ్వరి కోరారు. చేపల హరి సామాజికంగా, రాజకీయంగా చురుకైన వ్యక్తి అని, మేయర్ పదవికి అర్హుడని పేర్కొన్నారు. బెస్త సామాజికవర్గానికి చెందిన ప్రజలంతా ఐక్యంగా నిలిచి ఆయనకు మద్దతు తెలుపుతారని చెప్పారు.రాయలసీమ జిల్లాల్లో నామినేటెడ్ పదవులతోపాటు ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మేయర్ పదవుల్లోనూ బెస్తలకు తగిన అవకాశాలు కల్పించాలని నాయకులు కోరారు. తమ సామాజికవర్గానికి రాజకీయ ప్రాధాన్యం కల్పించడంలో అన్ని రాజకీయ పార్టీలు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సంఘం ట్రెజరర్ జి. రాజేశ్వరి, వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్, వైస్ ప్రెసిడెంట్ బి. గంగప్ప, కే. శ్రీనివాసులు, గంగమ్మ పోలేరమ్మ ఆలయ చైర్మన్ జి. రామకృష్ణ, బి. రామాంజనేయులు, మఠం బెస్త సంజప్ప, వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలికలు ఉన్నత విద్యను అభ్యసించాలి

మహిళా సాధికారతకు విద్యే పునాది -చెట్నేపల్లి పీహెచ్‌సీలో డాక్టర్ ప్రవీణ్ కుమార్



గుత్తి అక్టోబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)
మండలంలోని చెట్నేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే సమీక్ష సమావేశం సందర్భంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ కె. ప్రవీణ్ కుమార్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బాలిక విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. బాలికలకు విద్యను దూరం చేయడం, బాల్యవివాహాలు చేయడం, చిన్న వయసులోనే గర్భధారణ జరగడం వల్ల మహిళల శారీరక, మానసిక, ఆర్థిక, సామాజిక జీవితాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. బాలికలకు నాణ్యమైన విద్య అందించి, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని సూచించారు.డాక్టర్ అమర్నాథ్, డాక్టర్ రాహుల్ మాట్లాడుతూ సమాజంలో లింగ వివక్షకు తావులేకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 'బేటీ బచావో.. బేటీ పడావో' వంటి కార్యక్రమాలు బాలికల అభ్యున్నతికి, ఉజ్వల భవిష్యత్తుకు పునాదులుగా నిలుస్తాయని పేర్కొన్నారు. బాలికలకు సమాన అవకాశాలు కల్పించి, విద్యతోపాటు అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెచ్‌ఈఓ సి. వెంకటేష్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

కొత్తపేట, తురకపల్లిలో రావెప్ కార్యక్రమాలు



గుత్తి అక్టోబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)కొత్తపేట, తురకపల్లి: ప్రకృతి వ్యవసాయం, సుస్థిర వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు వ్యవసాయ కళాశాల విద్యార్థులు క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించారు. పులివెందుల వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో కొత్తపేట, తురకపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమం (రావెప్)ను కళాశాల అసోసియేట్ డీన్ డా. బి. సహదేవ రెడ్డి, ఉద్యానవన శాఖ సహాయ ఆచార్యులు, విభాగాధిపతి, రావెప్ ఇన్‌ఛార్జి డా. జి. నారాయణ స్వామి సందర్శించి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహిస్తున్న కార్యక్రమాలను పరిశీలించి, వారి రావెప్ రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులు రైతులకు జీవామృతం, నీమాస్త్రం, బీజామృతం తయారీ విధానాలను ప్రదర్శించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటల సాగు, సుస్థిర వ్యవసాయ పద్ధతుల ప్రాధాన్యాన్ని వివరించి, వాటిపై రైతులకు అవగాహన కల్పించారు.అసోసియేట్ డీన్, రావెప్ ప్రతినిధుల సమక్షంలో విద్యార్థులు తమ వ్యవసాయ పరిజ్ఞానాన్ని రైతులతో పంచుకున్నారు. క్షేత్రస్థాయిలో రైతులకు ఉపయోగపడే పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ కళాశాల విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు.

గుత్తి మున్సిపల్ పీఠం..
పోటీ రసవత్తరం!

ఎస్సీ మహిళకు రిజర్వేషన్.. మూడు పార్టీల్లో ఆశావహుల హడావుడి

టీడీపీ నుంచి ముగ్గురు.. జనసేన, వైఎస్సార్‌సీపీ నుంచి ఇద్దరేసి పేర్లు ప్రచారంలోకి!

గుత్తి అక్టోబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)
గుత్తి మున్సిపల్ చైర్మన్ పీఠం ఎవరికి దక్కుతుందన్న అంశం పట్టణ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. చైర్మన్ పదవిని ఎస్సీ మహిళకు రిజర్వు చేయడంతో ప్రధాన రాజకీయ పార్టీల్లో ఆశావహుల సందడి మొదలైంది. ఈ పదవిని దక్కించుకునేందుకు తెలుగుదేశం పార్టీ, జనసేన, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు తమదైన వ్యూహాలతో ముందుకు సాగేందుకు సిద్ధమవుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా టీడీపీ నుంచి ముగ్గురు బలమైన నాయకుల పేర్లు వినిపిస్తుండగా, జనసేన నుంచి ఇద్దరు, వైఎస్సార్‌సీపీ నుంచి మరో ఇద్దరి పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. దీంతో గుత్తి మున్సిపల్ చైర్మన్ ఎంపికపై ఉత్కంఠ నెలకొంది.



టీడీపీలో ముగ్గురు ఆశావహులు!

గుత్తి మున్సిపల్ చైర్మన్ పదవికి సంబంధించి తెలుగుదేశం పార్టీలో పోటీ ఆసక్తికరంగా మారినట్లు తెలుస్తోంది. పార్టీకి చెందిన ముగ్గురు బలమైన నాయకుల పేర్లు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. చైర్మన్ పదవిని దక్కించుకోవాలనే ఆశతో ఉన్న నాయకులు తమకు అనుకూలమైన పరిస్థితుల కోసం ఎదురుచూస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే పార్టీ నాయకత్వం ఎవరికి ప్రాధాన్యం ఇస్తుంది? ఎవరిని అభ్యర్థిగా ఎంపిక చేస్తుంది? అన్నది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. పార్టీ నిర్ణయం వెలువడే వరకు ఆశావహుల్లో ఉత్కంఠ కొనసాగనుంది.

జనసేనలోనూ ఇద్దరి పేర్లు!

మరోవైపు జనసేన పార్టీలోనూ చైర్మన్ పదవిపై ఆసక్తి నెలకొంది. పార్టీకి చెందిన ఇద్దరి పేర్లు ప్రచారంలో ఉన్నట్లు స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మున్సిపల్ రాజకీయాల్లో తమ ప్రాధాన్యాన్ని చాటుకోవడంతో పాటు చైర్మన్ పదవిని దక్కించుకునే అవకాశాలపై పార్టీ శ్రేణులు దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే కూటమి రాజకీయాల నేపథ్యంలో ఈ పదవి విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.

వైఎస్సార్‌సీపీలోనూ పోటీ వాతావరణం!

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోనూ చైర్మన్ పదవిని ఆశిస్తున్న ఇద్దరి పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. పట్టణంలో తమ రాజకీయ పట్టును నిలబెట్టుకునేందుకు, మున్సిపల్ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించేందుకు పార్టీ నాయకులు ప్రయత్నించే అవకాశం ఉందన్న చర్చ సాగుతోంది. రిజర్వేషన్ ఎస్సీ మహిళకు కేటాయించడంతో ఆ కేటగిరీకి చెందిన అర్హులైన అభ్యర్థుల ఎంపిక అన్ని పార్టీలకు కీలకంగా మారింది.

కూటమి పార్టీల నిర్ణయంపై ఆసక్తి!

గుత్తి మున్సిపల్ చైర్మన్ పదవి విషయంలో టీడీపీ, జనసేన పార్టీల మధ్య ఎలాంటి సమన్వయం ఉంటుంది? ఏ పార్టీకి అవకాశం దక్కుతుంది? అభ్యర్థి ఎంపికలో ఎవరికి ప్రాధాన్యం ఇస్తారు? అన్న అంశాలు స్థానికంగా చర్చకు దారితీస్తున్నాయి. కూటమి పార్టీల మధ్య పరస్పర అవగాహన, స్థానిక రాజకీయ సమీకరణాలు చైర్మన్ అభ్యర్థి ఎంపికలో కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. మరోవైపు వైఎస్సార్‌సీపీ కూడా తనదైన వ్యూహంతో ముందుకు వెళ్లే అవకాశాలున్నాయి.

ప్రస్తుతం మూడు పార్టీల నుంచి మొత్తం ఏడుగురు ఆశావహుల పేర్లు ప్రచారంలో ఉండటంతో గుత్తి మున్సిపల్ చైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందన్నది ఆసక్తికరంగా మారింది. ప్రచారంలో ఉన్న పేర్లలో చివరకు ఎవరికి అవకాశం లభిస్తుంది? కూటమి పార్టీల్లో ఏ పార్టీ ముందంజలో నిలుస్తుంది? వైఎస్సార్‌సీపీ ఎలాంటి వ్యూహాన్ని అనుసరిస్తుంది? అన్న ప్రశ్నలకు సమాధానం తెలియాలంటే మరికొంతకాలం వేచి చూడాల్సిందే.

శ్రీ అన్నపూర్ణ దేవీ అలంకారంలో ఉమాదేవి అమ్మవారు

బండి ఆత్మకూరు, అక్టోబర్ 13, (రిపబ్లిక్ న్యూస్):-
నల్లమల అటవీ ప్రాంతంలోని శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి వారు వెలసిన ఓంకార క్షేత్రంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు మంగళవారం శ్రీఉమాదేవి అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ అల్లే చెన్నారెడ్డి, ఆలయ కార్యనిర్వహణ అధికారి నాగ ప్రసాద్ ల ఆధ్వర్యంలో అర్చకులు భాస్కర్ శర్మ, సుధాకర్ శర్మలు అమ్మవారిని శ్రీఅన్నపూర్ణ దేవిగా అలంకరణ చేశారు. ముందుగా స్వామి వారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమ అర్చన, నవగ్రహ మండపారాధన, మహా మంగళహారతి, మంత్ర పుష్పం తీర్థ ప్రసాద వితరణ వంటి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఉభయ దాతలు కొరకంచి శంకర్, ఆయన సతీమణి శంకరమ్మ లు స్వామి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. పూజల అనంతరం ఆలయ అధికారులు మర్యాదపూర్వకంగా ఉభయ దాతలకు అర్చకుల వేద మంత్ర ఆశీర్వచనాలు అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. క్షేత్రానికి వచ్చిన భక్తులకు కాశిరెడ్డి నాయన ఆశ్రమ నిర్వాహకులు అన్న ప్రసాద వితరణ చేశారు.



నంద్యాలలో రూ.4.50 కోట్ల తో రహదారుల అభివృద్ధి.

..సంజీవ నగర్ నుంచి ఆత్మకూరు బస్టాండ్ వరకు నాలుగు లేన్ల రహదారి అభివృద్ధి. ..రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి.

నంద్యాల నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత. ..రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం.డి ఫరూక్.

నంద్యాల, అక్టోబర్ 13 (రిపబ్లిక్ న్యూస్) కూటమి ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఎన్ ఎం.డి ఫరూక్, రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు.

మంగళవారం సాయంత్రం నంద్యాల పట్టణంలోని సంజీవనగర్ నుంచి ఆత్మకూరు బస్టాండ్ రోడ్డు వరకు కిలోమీటరు 0/0 నుంచి 0/8 వరకు రూ.4.50 లక్షల వ్యయంతో చేపట్టిన రహదారి అభివృద్ధి పనులకు సంబంధించి శిలాఫలక ప్రారంభోత్సవం చేసిన రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్,రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాలు శాఖ మంత్రి శ్రీ బి.సి. జనార్దన్ రెడ్డి రాష్ట్ర రోడ్లు, భవనాలు శాఖ మంత్రివర్యులు



మాట్లాడుతూ.. నంద్యాల నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధిలో భాగంగా సంజీవ నగర్ నుంచి ఆత్మకూరు బస్టాండ్ రోడ్డు వరకు నాలుగు లేన్ల రహదారి అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కిలోమీటరు 0/0 నుంచి 0/8 వరకు రహదారిని నాలుగు లేన్లుగా అభివృద్ధి చేసేందుకు రూ. 4.50 కోట్ల అంచనా వ్యయంతో పనులు చేపట్టినట్లు తెలిపారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. గత ఐదేళ్లలో నిధుల కొరత కారణంగా రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ముఖ్యమంత్రి ఆదేశాలు, సహకారంతో కేవలం తొమ్మిది నెలల కాలంలోనే రూ. 1,021 కోట్లు వెచ్చించి రాష్ట్రవ్యాప్తంగా రహదారుల మరమ్మతులు, పునరుద్ధరణ పనులు చేపట్టినట్లు తెలిపారు. గుంతలమయమైన రహదారులను ప్రయాణానికి అనుకూలంగా మార్చేందుకు చర్యలు చేపట్టడం జరిగింది అన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధి కోసం సుమారు రూ. 26 కోట్లతో పనులు చేపట్టగా, ఇప్పటికే 70 నుంచి 80 శాతం పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. మిగిలిన భూసేకరణ, ఇతర పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు.

రేణిగుంట పట్టణం లో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..

రేణిగుంట అక్టోబర్ :13(రిపబ్లిక్ న్యూస్)
రేణిగుంట పట్టణంలోని బుగ్గ వీధి శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద రూ. 10 లక్షల పంచాయతీ నిధులతో, అలాగే ఒడ్డిమిట్ట స్మశాన వాటిక వద్ద రూ. 5 లక్షలతో చేపడుతున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఈరోజు శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వేంకట సుధీర్ రెడ్డి గారి చేతుల మీదుగా ఘనంగా భూమిపూజ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బొజ్జల వేంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... పట్టణంలోని ప్రతి ప్రాంతంలోనూ మౌలిక వసతుల కల్పనకు, ముఖ్యంగా రహదారుల అభివృద్ధికి పంచాయతీ నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేస్తూ పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ప్రజల సౌకర్యమే ధ్యేయంగా, ప్రతి వీధినీ అభివృద్ధి పథంలో నడిపించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో టీడీపీ పట్టణ అధ్యక్షులు మహబూబ్ బాషా, నాదమునిరెడ్డి, ఇతర టీడీపీ సీనియర్ నాయకులు, తెలుగు యువత అధ్యక్షులు వడ్డీ మిట్ట కిరణ్, చైతన్య, కార్యకర్తలు పాల్గొన్నారు..



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే..!

అమ్మవారి సేవలో.. పుణ్య దంపతులు





మల్లాపూర్ అక్టోబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)
మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో అమ్మవారి సేవలో పుణ్య దంపతులు మమేకమై దుర్గామాత విగ్రహాన్ని బహుకరించారు.అమ్మవారి విగ్రహానికి సుమారు 25 వేల రూపాయల వెచ్చించి తమ భక్తిని చాటుకున్నారు.వివరాల్లోకి వెళితే.. మామిడాల రాజేంద్రప్రసాద్, వారి సతీమణి లావణ్య, కుమారుడు అక్షయ తేజ వారి కుటుంబ సభ్యులు గ్రామంలోని ఐక్యవేదికకు గాను అమ్మవారి విగ్రహాన్ని బహుకరించారు. ఇట్టి సందర్భంగా పద్మశాలి సేవా సంఘం పెద్ద మనుషులు, సభ్యులు... అలాగే ఐక్యవేదిక చైర్మన్ దండగుల అంజిరాజ్, వైస్ చైర్మన్ పబ్బతి కిరణ్, క్యాషియర్ అరిసెల్ల మనోహర్ మరియు గ్రామంలోని ఇతర సంఘాలు గ్రామ పెద్దలు యూత్ సంఘాలు.. మామిడాల రాజేంద్రప్రసాద్ కుటుంబానికి విగ్రహం బహుకరించినందుకుగాను కృతజ్ఞతలు తెలిపారు .

కాంగ్రెస్ పార్టీలో ఆలు పెరగని పోరాటం శ్రమకు తగ్గ ఫలితం

నూతనంగా ఎన్నికైన మండల కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ మరియు యువజన విభాగం గ్రామ శాఖ అధ్యక్షులు ఇరువురికి ఘన సన్మానం

మల్లాపూర్ అక్టోబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)
మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో నూతనంగా ఎంపికైనటువంటి కాంగ్రెస్ పార్టీ మండలం సెక్రెటరీగా ఎలాల రాజేష్ రెడ్డి, యువజన విభాగం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మైస రఘు నియమితులయ్యారు.

చిన్నతనం నుండి పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై...
మండల కాంగ్రెస్ పార్టీ సెక్రటరీగా నియమితులైన ఎలాల రాజేష్ రెడ్డి చిన్నతనం నుండే కాంగ్రెస్ పార్టీ పట్ల విపరీతమైన అభిమానం కలిగి ఉన్నారు గతంలో కూడా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా పనిచేసి పలువురి మన్ననలు అందుకున్నారు. పలు కార్యక్రమాల్లో తనవంతుగా కృషిచేసి ఇటు గ్రామంలోనూ అటు మండలంలోనూ తనదైన ముద్ర వేసుకున్నారు.

సామాన్య కార్యకర్తగా మొదలుపెట్టి యువజన విభాగం గ్రామ అధ్యక్షుడిగా..
యువజన విభాగం గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎన్నికైనటువంటి మైస రఘు ప్రస్థానం...
ఊహ తెలిసిన వయసు నుండి కాంగ్రెస్ పార్టీ అంటే ఎనలేని అభిమానం. ఒక దశలో కాంగ్రెస్ పార్టీ అంతరించి పోతుంది అన్న సమయంలో చాలామంది యువకులు పార్టీలు మారారు కానీ, మైస రఘు మాత్రం పదిమంది ఉన్న పర్వాలేదు నా పార్టీతో నేను ఉంటాను అని తమ నాయకుడు అయినటువంటి జువ్వాడి నర్సింగరావుకు చేదోడు వాదోడుగా ఉంటూ తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నాడు. యువతలోనూ అందరితో పరస్పర సహకారాలు కొనసాగిస్తూ, గ్రామస్థాయి, అటు



మండల స్థాయి లోపల మంచితనమే మారుపేరుగా ఎదుగుతున్నటువంటి ఈ యువ నాయకునికి కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.

పార్టీ బలోపేతమే మా నినాదం
ప్రస్తుత పరిస్థితులలో సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీ ఇంకా కొంచెం మెరుగు కావాలని, పార్టీ అభివృద్ధికి, పార్టీ కార్యకర్తలను, ప్రజలను బలోపేతం చేసే దిశగా తాము ముందడుగు వేస్తామని, ఎట్టి పరిస్థితులలోనూ వచ్చే నియోజకవర్గ స్థాయి ఎన్నికలలో తమ నాయకుడు కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి, వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు ని అసెంబ్లీకి పంపుతామని అందుకోసం తమ అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు.
ఇట్టి కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాలసాని ప్రణయ్, మాజీ సర్పంచ్ కడకుంట్ల సాయి కుమార్, మాజీ ఉపసర్పంచ్ గడ్డం లింగారెడ్డి, కిసాన్ సెల్ మండల




అధ్యక్షులు ఎంచురాల చిన్న రెడ్డి సీనియర్ నాయకులు కంది బుచ్చిరెడ్డి కొత్తపెల్లి పెద్ద రాజ రెడ్డి కొత్తపెల్లి రాజేందర్ రెడ్డి, కంది హనుమంత రెడ్డి కంది రాజారెడ్డి నారవేణి జనార్దన్ నార వేణి రమేష్, పబ్బతి చంద్రశేఖర్, అచ్చ రఘుపతి, దాసరి రాజేశం సంపతి చిన్న అంజయ్య, ఇట్టెడి శంకర్ రెడ్డి, ఇట్టెడి నారాయణ, మేకల పెద్దన్న, మైస గంగాధర్, బోయిని కాశీరాం, వార్డు సభ్యులు పబ్బతి రాజేష్, మట్ట రాములు, ఉప్పులూటి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

రామాజీపేట వేల్మ సంఘ భవవన నిర్మాణానికి రెండు లక్షల రూపాయల విరాళం ఇచ్చిన ఉడతల భాస్కరరావు



రాయికల్ మండలం అక్టోబర్,13(రిపబ్లిక్ న్యూస్)జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట వేలుమా సంక్షేమ సంఘం అభివృద్ధికి ప్రముఖ వ్యాపారవేత్త ఉడుతల భాస్కరరావు 2 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు రాష్ట్ర వెలుమా ఆత్మీయ సమ్మేళనంలో ఇచ్చిన మాట ప్రకారం విరాళం అందించారు సామాజిక ఐక్యత సంఘాల అభివృద్ధి లక్ష్యంగా ఆయన చేస్తున్న సేవలను సంఘ సభ్యులు అభినందించారు ఈ సందర్భంగా ఉడుతల భాస్కర రావు సేవలు మరువలేము అని వారన్నారు ఈ సందర్భంగా దుగ్యాల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ సంఘ భవనం నిర్మించాలని రెండు గుంటల స్థలాన్ని రామాజీపేట నుండి వీరాపూర్ రోడ్ లో ఆరు లక్షల రూపాయలతో కొనుగోలు చేశామని దాతలు సహకారంతో సంఘ భవనాన్ని నిర్మించాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఎంపీ ధర్మపురి అరవింద్ భావన నిర్మాణానికి సహాయం చేయాలని ఈ సందర్భంగా సాగర్ రావు కోరారు ఈ కార్యక్రమంలో రామాజీపేట వెలుమా సంక్షేమ సంఘం సభ్యులు దుగ్యాల విద్యాసాగర్ రావు, యాచమనేని వెంకట రామారావు, జక్కిలేటి రాజేశ్వరరావు, యాచమనేని అజయ్ రావు, జకిలేటి రాజేశ్వరరావు, యాచమనేని అజయ్ రావు, దుగ్యాల రామ్ సాగర్ రావు, దుగ్యాల వేణు రావులు తదితరులు పాల్గొన్నారు

రాయికల్ మండలంలోని పలు గ్రామాల్లో దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్నా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి





రాయికల్ మండలం అక్టోబర్,13(రిపబ్లిక్ న్యూస్)
జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని మైతాపూర్, వీరాపూర్, రామాజీపేట, మూటపల్లి గ్రామాలతో పాటు రాయికల్ పట్టణంలో నిర్వహించిన దుర్గాదేవి అమ్మవారి ఉత్సవాల్లో మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి మాజీ జడ్పీ వైర్‌పర్సన్ దావ వసంత సురేష్ , మున్సిపల్ చైర్మన్ రవి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ హరిచరన్ రావు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయా గ్రామాలు, రాయికల్ పట్టణంలోని దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ం

రాయికల్ మండలంలో అన్నపూర్ణా దేవి స్వరూపం లో పూజలు.

శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు





రాయికల్ మండలం అక్టోబర్,13(రిపబ్లిక్ న్యూస్)జగిత్యాల జిల్లా రాయికల్ మండలం బోర్నపెల్లి, చింతలూరు ఒడ్డెలింగాపూర్ తదితర గ్రామాల్లో నెలకొల్పిన దుర్గా దేవి మండపాల్లో మంగళవారంఅందరికీ ఆహారపదార్థాలు అందించే తల్లి అన్నపూర్ణా దేవి స్వరూపంగా దుర్గామాత ప్రత్యేక పూజలు పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ పూజా కార్యక్రమాల మధ్య వైభవంగా నిర్వహించారు.ఎలోనినో ప్రభావం తో ప్రస్తుతం నెలకొన్న కరువు పరిస్థితులు దేవి కృపతో తొలగిపోయి సుఖసంతోషాలు చేకూరాలని భక్తులు ఆకాంక్షించారు.ఆయా గ్రామాల్లో విగ్రహదాతలు తమ వంతు సహకారం అందించారు.ఈ కార్యక్రమంలో దుర్గా భవాని సేవా సమితి సభ్యులు,నవదుర్గా సమితి సభ్యులు అంబేద్కర్ సంఘం సభ్యులు,భవానీ దీక్ష స్వాములు,మహిళలు భక్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాయికల్ మండల్ శ్రీ లలితాంబిక మాత శక్తి పీఠము మూడో రోజు

శ్రీ అన్నపూర్ణ దేవి మాత స్వరూపాం

- ఐ హెచ్ ఆర్ పి సి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఆడెపు రాజమౌళి

రాయికల్ మండలం అక్టోబర్,13(రిపబ్లిక్ న్యూస్)
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో స్థాపించబడిన శ్రీ శ్రీ లలితాంబిక మాత శక్తి పీఠము మూడో రోజు శ్రీ అన్నపూర్ణ దేవి మాత స్వరూపానికి అంగరంగ వైభవంగా అభిషేకము కుంకుమార్చన రుద్రహోమము జరుపబడింది చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు మాతలు వృద్ధులు పిల్లలు తండోపతండాలుగా తరలివచ్చారు భక్తులు వివిధ రకాల కోరికలు తీరుతున్నాయి ఇదే నమ్మకంతో నిత్యము భక్తుల రావడం జరుగు తుంది పురోహితులు మార్కండేయ అధ్యక్షులు వేముల పద్మ,ఉపాధ్యక్షులు కాంతారావు, ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి కృష్ణారెడ్డి, కోశాధికారి మిట్టపల్లి పరమేశ్వరి, జగదీశ్వర్ ఉత్సవ కమిటీ అధ్యక్షురాలు భాగ్య,కవిత,ప్రధాన కార్యదర్శి గంప ఆనందం,అనిల్ రెడ్డి, చింత ప్రకాష్,బిరుదు సుభాష్ రాజ్, వరలక్ష్మి మమతా రాణి,మోర ఉమా, ఇంటర్నేషనల్ ఉమెన్స్ రైట్స్ ప్రొటెక్షన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఆడెపు సంగీత రాజమౌళి పాల్గొన్నారు



ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కు దేవి నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత



మల్లాపూర్ అక్టోబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)
జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్‌ను మల్లాపూర్ నవ దుర్గా సేవాసమితి పాత బస్టాండ్ సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించే బోనాలు, గురువారం అన్నదానం, మరియు శుక్రవారం జరిగే కుంకుమ పూజ కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నవదుర్గ సేవ సమితి సభ్యులు రుద్ర రాంప్రసాద్, రంజిత్, మోర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మైతాపూర్ దుర్గా మ్మకు 108 బోగాలు సమర్పించిన భక్తులు

పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి... దావ వసంత. సురేష్.

రాయికల్ మండలం అక్టోబర్,13(రిపబ్లిక్ న్యూస్)
జగిత్యాల జిల్లాలో ని రాయికల్ మండలం లోని మైతాపూర్ గ్రామ ములోని శ్రీ గిరి పర్వత ము పైన మరో విజయవాడ కనక దుర్గమ్మ ఆలయం నందు మూడో రోజు దుర్గమ్మ అన్నపూర్ణ దేవి అవతారం లో భక్తులు అందరికి మంచిగా కాను విందు జరిగేవిధమ్ముగా అలంకరణ ఆలయ అర్చకులు విశాల్ ఈశ్వర్. రంజిత్.ఎంతో ఆఅందము గా తయారు చేయడంతో అందరు చాలా సంతోషం వేలి బుచ్చరు.
దేవి నవరాత్రులు మరియు ప్రత్యేక రోజులలో దుర్గా మాత మరియు అన్నపూర్ణ మాత కు 108రకాల ప్రసాదాలు నైవేద్యం లు సమర్పించాడం. అత్యంత పవిత్రమైన ఆధారం గా భవిస్తారు. అన్నపూర్ణ దేవి సాక్షత్ ఆహారానికి పోషణకు అది దేవత కాబట్టి ఆమెకు ఈ నూట ఎనిమిది రకాల వంటకాలు సమర్పించి ఆ పై వచ్చిన భక్తులకు ప్రసాము గా పంచినారు.. ఈ రోజు అలంకరణ చూడ ముచ్చటగా సాక్షతూ శ్రీ అన్నపూర్ణ దేవి లాగా దర్శనం ఇచ్చేటట్లు అలంకరణ చేశారు ఈ రోజు కనక దుర్గా దేవి ఆలయం అన్నపూర్ణ దేవి అవతారం లో దర్శనం ఇచ్చారు మరియు ఇక్కడకి వచ్చిన వారందరికీ మైతపూర్



గ్రామస్తులు మాజీ జడ్పీటీసీ మాజీ ఎంపీటీసీ గోపి మాధవి రాజారెడ్డి మరియు వారి కుమారుడు ఆంజితు రెడ్డి రక్షిత లు ఈ రోజు వారి స్వంతం గా అన్నప్రాసదా వితరణ కార్యక్రమం జరిపించారు.వివిధ గ్రామములో నుండి వచ్చిన భక్తులు ప్రజలు మహిళలు అర్చకులు మఠం క్యాసునూరి జగదీశ్వర్ గారి ఆధ్వర్యంలో అర్చకులు విశాల్ ఈశ్వర్ రంజిత్ లు ఎంతో వైభవం గా భక్తురాళ్ల తో నూట ఎనిమిది రకాలుగా నైవేద్యం ప్రసాధములు తీసుకోని వచ్చిన వారందరి మరియు ఈరోజు మంగళవారం నాటి అన్నదాత అయినా గోపి మాధవి రాజారెడ్డి అంజిత్ రెడ్డి రక్షిత లతో ఎంతో ఘనంగా పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ రోజు కనక దుర్గా దేవి ఆలయం అన్నపూర్ణ దేవి అవతారం లో ఉన్న దుర్గ మ్మ ని మాజీ మంత్రి తాటి పత్రీ జీవన్ రెడ్డి మరియు జగిత్యాల తొలి జిల్లా పరిషత్ మాజీ చేర్మెన్ దావ వసంత సురేష్. మాజీ వైసు చేర్మెన్ హరిచరణ్ రావు. రాయికల్ మున్సిపల్ చేర్మెన్ కటుకం రవీందర్. వైస్ చేర్మెన్ తురగా సౌజన్య శ్రీధర్ రెడ్డి. కౌన్సిలర్ లు ఎలిగేటి అనిల్, రాకేష్ నాయక్. బత్తిని మహేశ్వరీ, నాగరాజు, మరియు మైతపూర్ మాజీ సర్పంచ్ గన్నే రాధ రాయికల్ మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ మాజీ సర్పంచ్ గన్నే రాజారెడ్డి, ఐ ఏచ్ ఆర్ పి సి జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆడెపు రాజ మావూళి గ్రామ ప్రముఖులు అన్నికులల సభ్యులు అందరు కలిసి దర్శనం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు పలువురు నాయకులు భవాని దీక్ష స్వామి లు మాత స్వామి లు పాల్గొన్నారు.

జగిత్యాల జిల్లా యువతకు, ఔత్సహిక ఫోటో గ్రాఫర్లకు ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్ పోటీలకు ఆహ్వానం - జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

రాయికల్ మండలం అక్టోబర్,13 (రిపబ్లిక్ న్యూస్)
శాంతి భద్రతల మరియు సమాజ రక్షణలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా పెట్టి, పోరాడి వీరమరణం పొందిన అమర పోలీసుల జ్ఞాపకార్థం అక్టోబర్ 21 నాడు జరుగు “ పోలీస్ ఫ్లాగ్ డే ” సందర్భంగా పోలీస్ రిలేటెడ్ అంశం మీద ఫోటో గ్రఫీ, షార్ట్ ఫిలిం తీయడానికి జిల్లాలో ఆసక్తి గల యువతక ఔత్సహిక ఫోటోగ్రాఫర్లు ముందుకు రావాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు
ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు



విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే తీసిన (3) ఫోటోలు,తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 23 వ తేదీ సాయంత్రంలోగా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో అందజేయాలన్నారు. ఇట్టి షార్ట్ ఫిలిం 3 నిమిషాలు మించకూడదు, 10 × 8 సైజ్ ఫోటోలను, షార్ట్ ఫిలింను పెన్ డ్రైవ్ లో మీ యొక్క పూర్తి వివరాలతో అందజేయలని,జిల్లా స్థాయిలో సెలెక్ట్ అయిన మూడు షార్ట్ ఫిలింలను, ఫొటోలను రాష్ట్ర స్థాయి పోటీల గురించి డీజీపీ ఆఫీస్ హైదరాబాదుకు పంపించడం జరుగుతుందన్నారు.

విద్యుత్ కోతలపై రైతన్నల గళం..

మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో మహా ధర్నా!

అన్నసాగర్‌లో భారీ నిరసన.. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి
అక్టోబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)

అన్నసాగర్:విద్యుత్ కోతలు, తక్కువ ఒత్తిడితో కూడిన విద్యుత్ సరఫరాను నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పిలుపు మేరకు ఆయన నాయకత్వంలో అందోల్ మండలం అన్నసాగర్ విద్యుత్ ఉపకేంద్రం ఎదుట రైతన్న మహా ధర్నా నిర్వహించారు. ఉదయం 11.30 గంటలకు ప్రారంభమైన ఈ నిరసన మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగింది. అనంతరం ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.

ఈ సందర్భంగా విద్యుత్ శాఖ జోగిపేట విభాగపు ఉప కార్యనిర్వాహక ఇంజినీరు ధర్నా వద్దకు చేరుకుని వినతిపత్రాన్ని



స్వీకరించారు. రైతులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, విద్యుత్ కోతలు, తక్కువ ఒత్తిడితో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులు అధైర్యపడవద్దని, ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని కోరుతూ, రైతుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ ఉపాధ్యక్షుడు పి. జైపాల్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు పి. నారాయణ ముదిరాజ్, డి.బి. నాగభూషణం, మాజీ ఎంపీపీలు జి. అర్జునయ్య, జె. బాలయ్య, పలువురు బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పోసానిపేటలో వ్యవసాయ భూముల
అక్రమ లేఅవుట్ ఆరోపణలు!

సర్వే నంబర్ 255లో 3 ఎకరాల 8 గుంటల భూమి ప్లాట్లుగా విక్రయం చేసినట్లు ఫిర్యాదు..


నోటీసులు జారీ చేసిన అధికారులు!


సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)

సంగారెడ్డి: జిల్లా:అందోల్ మండలం పోసానిపేట గ్రామ శివారులోని టీచర్స్ కాలనీ సమీపంలో సర్వే నంబర్ 255లో ఉన్న 3 ఎకరాల 8 గుంటల వ్యవసాయ భూమిని నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్లుగా విభజించి విక్రయించినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి.


పులుగు లక్ష్మీబాయి, దివంగత పులుగు కిష్టయ్య కుటుంబం, మన్సాన్‌పల్లి మల్లికార్జున్ కుటుంబ సభ్యులకు సంబంధించినదిగా పేర్కొంటున్న ఈ భూమిలో సరైన లేఅవుట్ అనుమతులు లేకుండా ప్లాట్ల విక్రయాలు జరిగాయని ఫిర్యాదుదారులు ఆరోపించారు. రహదారులు, పిల్లల పార్కు, నీటి సదుపాయాలు ఏర్పాటు చేయలేదని, సుమారు ఆరు షట్టర్లతో భవనాలు నిర్మించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, డివిజనల్







పంచాయతీ అధికారులకు ఫిర్యాదులు అందాయి. సంబంధిత షట్టర్లు, భవనాల యజమానులకు అధికారులు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం.సర్వే నంబర్ 255లో రిజిస్ట్రేషన్లు చేయవద్దంటూ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి లేఖ పంపినట్లు ఫిర్యాదుదారులు తెలిపారు. ప్లాట్ల క్రయవిక్రయాలపై హెచ్చరిస్తూ గ్రామపంచాయతీ బోర్డు ఏర్పాటు చేసినట్లు



వెల్లడించారు.నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారులు కోరుతున్నారు. ఈ వ్యవహారానికి సంబంధించిన పత్రాలు, ఆధారాలతో త్వరలో విలేకరుల సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. భూముల అనుమతులు, రిజిస్ట్రేషన్లు, నిర్మాణాలపై అధికారుల తుది విచారణ నివేదిక వెలువడాల్సి ఉంది.

బత్తలూరు గ్రామంలో రూ.1.05 కోట్ల అభివృద్ధి పనులు

ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.

ఆళ్లగడ్డ అక్టోబర్ 13 రిపబ్లిక్ న్యూస్

ఆళ్లగడ్డ తాలూకా బత్తలూరు గ్రామ ప్రజలు,టీడీపీ కార్యకర్తలుఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ కు ఘన స్వాగతం పలికారు.బత్తలూరు, నందింపల్లె,శాంతినగరం, విజయనగరం,బృందావనం, గ్రామాలలో రూ 1.05 కోట్ల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఐదేళ్లపాటువైసీపీప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు జరగని అభివృద్ధి పనులు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో ప్రజలకు కనిపించేలా చేపడుతున్నాం. బత్తలూరుతో పాటు శాంతినగరం, విజయనగరం, బృందావనం, నందింపల్లి గ్రామాల్లో కలిపి ఇప్పటివరకు సుమారు రూ.1.05 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టాం.

బత్తలూరులో మారెమ్మ గుడి నుంచి శ్మశానానికి వెళ్లే రహదారి నిర్మాణానికి సుమారు రూ.10 లక్షలతో భూమిపూజ చేశాం. త్వరలోనే ఈ రహదారి పనులను పూర్తి చేస్తాం. ప్రజలకు ఎక్కడ రోడ్లు కావాలి, ఎక్కడ డ్రైనేజీ అవసరం, ఎక్కడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలనే అంశాలను గుర్తించి పనులు చేపడుతున్నాం.





రైతులకు సాగునీటి విషయంలో ప్రత్యేక భరోసా ఇస్తున్నాం. బత్తలూరు రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యను నా దృష్టికి తీసుకువచ్చారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నాను. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలపై కూడా దృష్టి పెట్టాం.ఆళ్లగడ్డ మండలంలో పల్లె పండుగ ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-3 కార్యక్రమాల ద్వారా మొత్తం సుమారు రూ.10 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీలు, ఇతర మౌలిక సదుపాయాలతో పాటు అవసరమైన ఆరోగ్య సేవల కల్పనకు కూడా కృషి చేస్తున్నాం.అని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు.

ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేయడం కంటే, గతంలో తాము చేసిన పనులు ఏమిటో ప్రజలకు వివరించాలి. మేము మాత్రం అభివృద్ధి పనుల ద్వారా ప్రజలకు సమాధానం చెబుతున్నాం.

ఎన్నికలు ఉన్నా లేకపోయినా అభివృద్ధి ఆగదు. ప్రజల అవసరాలే మా ప్రాధాన్యం. ప్రజలు మా పనితీరును గమనించి, ఎవరు అభివృద్ధి చేస్తున్నారో వారే నిర్ణయించుకోవాలి. మేము ఓట్లు అడగడం కంటే, ప్రజల నమ్మకాన్ని సంపాదించడానికే ప్రాధాన్యం ఇస్తున్నాం.

బత్తలూరు గ్రామాభివృద్ధికి, రైతుల సంక్షేమానికి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడానికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే భూమా

పుల్లంపేటలో 13వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జూనియర్ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ ప్రారంభం.

రైల్వే కోడూరు అక్టోబర్ 13 రిపబ్లిక్ న్యూస్.

కడప జిల్లా సాఫ్ట్‌బాల్ కార్యదర్శి రామసుబ్బారెడ్డి గారి ఆధ్వర్యంలో పుల్లంపేట గాదీఁణ సభ హై స్కూల్ గ్రౌండ్‌లో 13వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలు మంగళవారం రైల్వే కోడూరు జనసేన పార్టీ శాసనసభ్యులు అరవ శ్రీధర్ లాంచ్ నంగా ప్రారంభించారు,ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం లో ఆమదాలవలస ఎమ్మెల్యే, ఏపీ సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కూన రవికుమార్, రాష్ట్ర సాఫ్ట్‌బాల్ చైర్మన్ సుధాకర్ యాదవ్ సతీమణి మాధవి పాల్గొన్నారు,

ఈ పోటీల్లో సుమారు 15 జిల్లాల నుంచి క్రీడాకారులు గేమ్స్ లో పాల్గొనగా, క్రీడలను ప్రోత్సహించే దిశగా 15 జిల్లాలకు చెందిన ఒక్కొక్క సాఫ్ట్‌బాల్ కిట్‌తో వారికి అందజేయడం జరిగినది, వాటితోపాటు రాష్ట్ర జట్టుకు





మరో కిట్‌ను అందజేశారు,

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా ప్రతిభను వెలికితీసి, యువతకు మరిన్ని అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం ముందుకు సాగుతోందని తెలిపారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక మండలి విభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహ ప్రసాద్, పుల్లంపేటమండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాపేర్ల చంద్రశేఖర్ నాయుడు, ఉపాధ్యాయులు , కేశినేని నారాయణ నాయుడు, రామచంద్రారెడ్డి,శంకర్ రెడ్డి, కొండంపల్లి మల్లి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ యూనిటీ ఇన్‌చార్జిల శిక్షణ తరగతులకు హాజరు

మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో రెండో రోజు శిక్షణ



ఎమ్మిగనూరు, అక్టోబర్, 13,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన యూనిటీ ఇన్‌చార్జిల శిక్షణ తరగతులకు ఎమ్మిగనూరు పట్టణం 8వ వార్డు యూనిటీ ఇన్‌చార్జి కదిరికోట షాలేము రాజు, ఎమ్మిగనూరు మండలం కె.తిమ్మాపురం యూనిట్ ఇన్‌చార్జి సి. ఉరుకుందు హాజరయ్యారు. రెండో రోజు జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన యూనిటీ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

ప్రతి వార్డులో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యం

నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలి : ఎర్రకోట రాజీవ్ రెడ్డి

ఎమ్మిగనూరు, అక్టోబర్, 13,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మిగనూరు మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్రకోట రాజీవ్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జిలతో నిర్వహించిన సమావేశంలో ఆయన దిశానిర్దేశం చేశారు.వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు వార్డు కమిటీల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని, వార్డుల వారీగా కార్యాచరణ రూపొందించుకుని పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో వార్డు ఇన్‌చార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్యాక్షన్ గ్రామాలలో పోలింగ్ బూతులు
తనిఖీ చేసిన డి.యస్. పి. రవికుమార్





ఆళ్లగడ్డ అక్టోబర్ 13రిపబ్లిక్ న్యూస్ రానున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మంగళవారం సాయంత్రం ఆళ్లగడ్డ మండలం పెద్ద చింతకుంట, దేవరాయపురంఫ్యాక్షన్ గ్రామాలలోని పోలింగ్ బూతులను ఆళ్లగడ్డ డి.ఎస్.పి రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా గ్రామాలలో ఎవరైనా గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డి యస్ పి వెంట ఆళ్లగడ్డ టౌన్ సిఐ రాము, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బోయకొండలో నవరాత్రి శోభ

: పార్వతీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన జగన్మాత

చౌడేపల్లి ప్రతినిధి అక్టోబర్ 13 రిపబ్లిక్ న్యూస్



ప్రముఖ శక్తి క్షేత్రంకోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి బోయకొండ గంగమ్మ దేవస్థానంలో దసరా నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజైన మంగళవారం అమ్మవారు శ్రీ పార్వతీ దేవి అలంకారంలో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు.మహోత్సవాల సందర్భంగా ఆలయంలో విశేష పూజలు, ఉభయదారుల సమక్షంలో శ్రీ గణపతి హోమం మరియు శ్రీ చండీ హోమం శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ పూజా మహోత్సవంలో పలువురు భక్తులు ఉభయదారులుగా పాల్గొని అమ్మవారి సేవలో తరించారు. రెడ్డెప్ప (సాయి భవానీ క్యాటరింగ్, ఆరడిగుంట)రామిరెడ్డి కుటుంబ సభ్యులు (నర్సరీ, పుంగనూరు)సాగిరాజు బాలవాణి శ్రీ సాగిరాజు శ్రీహరిరాజు లావణ్య దిలీప్ కుమార్ (బెంగళూరు) సవిత విజయ క్రిష్ణ (బెంగళూరు) విద్యావతి రామ్ మోహన్ రెడ్డి (కొండూరు) ఉషారాణి కృష్ణా రెడ్డి (కొండూరు)ఈ కార్యక్రమంలో దేవస్థాన ఉప కమీషనరు & కార్యనిర్వహణాధికారి ఏకాంబరం దేవస్థాన ప్రధాన అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు. ఉభయదారులకు అమ్మవారి ప్రత్యేక దర్శన భాగ్యం కల్పించి, ఆలయ మర్యాదలతో తీర్థప్రసాదాలు అందజేశారు. దసరా ఉత్సవాల వేళ బోయకొండ క్షేత్రం భక్తుల నామస్మరణలతో నిండిపోయింది.

ఎన్నికల నిర్వహణకై స్ట్రాంగ్ రూమ్స్ ను తనిఖీ.

రైల్వే కోడూరు అక్టోబర్ 13 రిపబ్లిక్ న్యూస్.



మండల కేంద్రం ఓబులవారిపల్లె స్థానిక మండల ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ నిమిత్తం స్ట్రాంగ్ రూమ్‌లు మంగళవారం మండల తాసిల్దార్ ఆకుల సిద్దేశ్వర రావు, రైల్వే కోడూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, సబ్ ఇన్స్పెక్టర్ సుజన్ కుమార్ లు తనిఖీ చేయడం జరిగినది, వారితోపాటు మండల రెవెన్యూ అధికారి మల్లికార్జునరెడ్డి పంచాయతీరాజ్ ఇంజనీర్ ఆంజనేయ ప్రసాద్ తనిఖీ చేసిన వారిలో ఉన్నారు,డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల భద్రతను ,ఓటింగ్ సామాగ్రి పంపిణీ, భద్రపరచడం, పోలీసు బందోబస్తు తదితర అంశాలపై అధికారులకు పలు కీలక అంశాల గురించి చర్చించారు, ఎన్నికల సమయంలో అధికారులు ఎన్నికల సిబ్బంది,ఎన్నికల నియమావళిని సమర్థవంతంగా అమలు చేస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా తహసీల్దార్ సిద్దేశ్వర రావు స్పష్టం చేశారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎండిఓ స్వర్ణ గ్రామం కృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888

వైసీపీని వీడి టిడిపిలోకి చేరిన 10 కుటుంబాలు.

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ





ఆళ్లగడ్డ అక్టోబర్ 13 రిపబ్లిక్ న్యూస్ ఆళ్లగడ్డ పట్టణం లోని యేసునాథ పురానికి చెందిన అనిల్, శ్రీనివాస్ నగర్ కు చెందిన, ప్రదీప్ కుమార్,దిలీప్,ప్రభుదాస్, సెల్వ రాజు, దేవా, కోర్నెల్ సురేష్, ఆశ, బేబీ, రాణమ్మ, మేరీ, దానమ్మ, సులోచన సుబ్బమ్మలతో సహా 10 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలోకి రావడం జరిగింది.ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆళ్లగడ్డ పట్టణంలో చేస్తున్న అభివృద్ధి పనులను, మరియు సీఎం చంద్రబాబు నాయుడు , ఇస్తున్న అభివృద్ధి పథకాలను చూసి వైసీపీనివిడి టిడిపిలోకి రావడం జరిగిందని తెలియజేశారు.గత ప్రభుత్వంలో ఆళ్లగడ్డ పట్టణంలో అభివృద్ధి జరగలేదని, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, అభివృద్ధిని చూసి పార్టీలోకి చేరామని వారు తెలియజేశారు.

పారదర్శకంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి.

మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు.



రైల్వే కోడూరు అక్టోబర్ 13 రిపబ్లిక్ న్యూస్.
రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలోనిర్వహించాలని, ప్రజాస్వామ్యబద్ధంగా, పూర్తి పారదర్శకంగా జరగాలని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, అధికార ప్రతినిధి,మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు డిమాండ్ చేశారు, తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు,
ఈ సందర్భంగా కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అక్రమాలు, అవకతవకలకు తావులేకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు,ఎన్నికల సమయంలో వైద్య సేవలకు ఎలాంటి భంగం కలగకుండా, ప్రజలకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ఆసుపత్రుల్లో ముందస్తు ఏర్పాట్లు చేయాలని,
సాధారణ ప్రజలకు పనుల నిమిత్తం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, స్థానిక సంస్థల్లో పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించిన గుర్తింపు పత్రాలను సింగిల్ విండో విధానంలో ఎప్పటికప్పుడు సరిచేసి త్వరితగతిన అందజేయాలని, అదేవిధంగా ఎన్నికల పర్యవేక్షణ కోసం సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, భద్రత విషయంలో పూర్తి పారదర్శకత పాటించాలని, ఉన్నతాధికారుల పర్యవేక్షణలో న్యాయబద్ధంగా ఎన్నికలు జరిగేలా చూడాలి,ఏలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా, ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఎన్నికల యంత్రాంగం,మరియు పోలీసులు నిష్పాక్షికంగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు, ఎన్నికలలో అధికారపక్షం ఓటర్లను భయభ్రాంతులకు గురి చేయకుండా, ప్రలోభాలకు లోను కాకుండా ఉండేందుకు సెంట్రల్ ఫోర్సును అధికంగా ఏర్పాటుచేసి ఎలక్షన్ ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు, ఎలక్షన్ సమయంలో ఎలాంటి అవకతవకలు జరిగినా ఢిల్లీ తరహా పోరాటానికి సిద్ధమని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు,



రాహుల్ గాంధీ నన్ను తోసేశారు

: గర్భిణీ జర్నలిస్ట్ సంచలన ఆరోపణ



అక్టోబర్ 13 రిపబ్లిక్ న్యూస్.
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ఒక మహిళా జర్నలిస్ట్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఢిల్లీలో సుప్రీంకోర్టు సమీపంలో జరిగిన నిరసన కార్యక్రమంలో రాహుల్ తన చేయి పట్టుకుని లాగి, తోసేశారని ఆమె ఆరోపించారు. మూడు నెలల గర్భిణి అయిన జర్నలిస్ట్ రిచా పరాశర్ ఈ ఘటన తర్వాత ఆసుపత్రిలో చేరారు. అయితే, ఈ ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. ఇదంతా బీజేపీ చేస్తున్న దుష్ప్రచారం అని కొట్టిపారేసింది.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిన్న ఇండియా కూటమి నిరసన చేపట్టింది. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ నుంచి సౌండ్‌బైట్ తీసుకునేందుకు ప్రయత్నించానని రిచా తెలిపారు. ఆ సమయంలో రాహుల్ తన చేయి పట్టుకుని దూకుడుగా లాగారని, వెంటనే ఆయన బాడీగార్డులు కూడా తోసేయడంతో మెట్లపై పడిపోయానని ఆమె వాపోయారు. తన కెమెరామెన్‌ను కూడా తోయడంతో అతను తనపై పడ్డాడని వివరించారు.ఈ ఘటనపై బీజేపీ నేతలు తీవ్రంగా స్పందించారు. పలువురు నేతలు ఆసుపత్రికి వెళ్లి రిచాను పరామర్శించారు. రాహుల్ తీరుపై కేంద్ర మంత్రి అన్నపూర్ణా దేవి మండిపడ్డారు. మరోవైపు, కాంగ్రెస్ నేత అల్కా లాంబా ఈ ఆరోపణలను తోసిపుచ్చారు. జర్నలిస్ట్ ఆసుపత్రిలో చేరిన సమయం, గర్భవతిగా ఉన్నప్పుడు ఎక్స్‌రే తీయడం వంటి అంశాలపై ఆమె సందేహాలు వ్యక్తం చేశారు. ఇది బీజేపీ ఆడిస్తున్న నాటకమని కాంగ్రెస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి.

డాలర్‌పై రూపాయి జోరు..

వరుసగా రెండో రోజూ బలోపేతం



అక్టోబర్ 13 రిపబ్లిక్ న్యూస్.అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ వరుసగా రెండో రోజూ భారీగా బలపడింది. మంగళవారం ఉదయం ఫారెక్స్ మార్కెట్లో రూపాయి ఏకంగా 77 పైసలు లాభపడి 95.05 వద్ద ట్రేడ్ అవుతోంది. డాలర్ డిమాండ్‌ను తగ్గించడం, స్పెక్యులేటివ్ ట్రేడింగ్‌ను అరికట్టడం లక్ష్యంగా ఆర్బీఐ తీసుకున్న కఠిన చర్యలు రూపాయికి అండగా నిలిచాయి.సోమవారం కూడా రూపాయి 93 పైసలు లాభపడి 95.78 వద్ద ముగిసిన విషయం తెలిసిందే. ఆరు నెలల్లో ఒక్కరోజులో ఇంతటి వృద్ధిని నమోదు చేయడం ఇదే తొలిసారి. ఆర్బీఐ తాజాగా తీసుకున్న చర్యల్లో భాగంగా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల కోసం ప్రత్యేక డాలర్ విండోను ఏర్పాటు చేసింది. దీంతో స్పాట్ మార్కెట్లో డాలర్లకు డిమాండ్ తగ్గుతుందని భావిస్తున్నారు. అంతేగాక కొన్ని ఫారెక్స్ హెడ్జింగ్ లావాదేవీలపై వ్యయాన్ని పెంచడం ద్వారా స్పెక్యులేషన్‌కు అడ్డుకట్ట వేసింది. ఇటీవల రద్దు చేసిన ఫారెక్స్ డెరివేటివ్ కాంట్రాక్టులను మళ్లీ రీబుక్ చేయడానికి వీల్లేదని కూడా ఆర్బీఐ స్పష్టం చేసింది. మరోవైపు అంతర్జాతీయంగా ఆరు ప్రధాన కరెన్సీలతో డాలర్ బలాన్ని సూచించే డాలర్ ఇండెక్స్ 0.15% తగ్గి 102.43 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ ముడిచమురు ధరలు కూడా తగ్గడం రూపాయికి సానుకూలంగా మారింది. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 1% పైగా తగ్గి 105.47 డాలర్ల వద్ద ఉంది.2026 చివరి నాటికి డాలర్‌తో రూపాయి మారకం విలువ 95.60 నుంచి 97.50 మధ్య కదలాడవచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ విలేజ్ గా మారాలి

- కోనేరు స్వచ్ఛంద సంస్థ ఏరియా కోఆర్డినేటర్ మునిస్వామి





దేవనకొండ అక్టోబర్ 13 (రిపబ్లిక్ న్యూస్)
: గ్రామాన్ని బాల్యవివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అందరూ కృషి చేయాలని కోనేరు స్వచ్ఛంద సంస్థ ఏరియా కోఆర్డినేటర్ మునిస్వామి పిలుపునిచ్చారు.
మంగళవారం దేవనకొండ మండలం తెర్నేకల్ గ్రామంలో నిర్వహించిన "చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ విలేజ్" అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాల్యవివాహాలు బాలికల భవిష్యత్తును, ఆరోగ్యాన్ని, విద్యను దెబ్బతీస్తాయన్నారు. 18 ఏళ్లు నిండని అమ్మాయికి, 21 ఏళ్లు నిండని అబ్బాయికి వివాహం చేయడం చట్టరీత్యా నేరమని, ఇది బాల్యవివాహ నిరోధక చట్టం – 2006 కింద అమ్మాయి తల్లిదండ్రులకు రెండు సంవత్సరాల జైలు శిక్ష దీంతో పాటు లక్ష రూపాయల జరిమానము బాల్య వివాహానికి హాజరైన వారు పెళ్లి నిర్వహణ మద్దతుదారులు కళ్యాణమండపం వారు టెంట్ హౌస్ వారు వంట మనుషులు ఫోటోగ్రాఫర్స్ వీరందరూ శిక్షార్హమని తెలిపారు.ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను, ముఖ్యంగా ఆడపిల్లలను చదివించి ప్రయోజకులను చేయాలే తప్ప, చిన్న వయసులోనే పెళ్లి చేసి భారంగా భావించకూడదని సూచించారు. గ్రామంలో ఎక్కడైనా బాల్యవివాహం జరిగే పరిస్థితి ఉంటే వెంటనే 1098 చైల్డ్ లైన్ నంబర్ కు లేదా ప్రభుత్వ అధికారులకు మరియు పంచాయతీ కార్యకర్తలకు సమాచారం ఇవ్వాలని కోరారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పంచాయతీ సెక్రటరీ జి లక్ష్మన్న మహిళా పోలీస్ రేవతి బాయ్ శివ కళ్యాణి ఏఎన్ఎం ఈ వీరేంద్రమ్మ ఐసిడిఎస్ రంగమ్మ చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 కే విమల సునీత సూపర్వైజర్ కోనేరు స్వచ్ఛంద సంస్థ ఏరియా కోఆర్డినేటర్ మునిస్వామి అంగన్వాడీ టీచర్స్ యు పర్మిల కె మంజుల ఎస్ వరలక్ష్మి ఎం చిట్టెమ్మ పి రుతమ్మ ఎస్ నాగవేణి ఆశ వర్కర్స్ జి ఎల్లమ్మ జి రాజమ్మ ఎస్ నాగేంద్రమ్మ డి కాంతమ్మ గ్రామ పెద్దలు, యువత అందరూ కలిసి తమ గ్రామాన్ని "బాల్యవివాహ రహిత గ్రామం" గా ప్రకటించుకునేలా తీర్మానం చేయాలని ప్రతిజ్ఞ చేసి పిలుపునిచ్చారు. బాలికా విద్యకు ప్రాధాన్యత ఇస్తేనే గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, అంగన్వాడీ కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ముందుగానే మెసేజ్‌లు షెడ్యూల్ చేసుకోవచ్చు!

వాట్సాప్‌లో కొత్త ఫీచర్..

మెసేజ్‌లను 14 రోజుల ముందుగానే షెడ్యూల్ చేసుకునే ఛాన్స్

టెక్స్ట్, లింకులు, ఫొటోలు, వీడియోలు పంపేందుకు అవకాశం

సెండ్ బటన్‌ను నొక్కి తేదీ, సమయం ఎంచుకునే ఆప్షన్

పంపేలోపు మెసేజ్‌ను మార్చడం లేదా తొలగించే అవకాశం

ప్రస్తుతానికి ఆండ్రాయిడ్ బీటా వినియోగదారులకు అందుబాటులోకి



అక్టోబర్ 13 రిపబ్లిక్ న్యూస్.
వాట్సాప్ వినియోగదారులకు త్వరలో కొత్త ఫీచర్ అందుబాటులోకి రానుంది. ఇకపై మెసేజ్‌లను ముందుగానే సిద్ధం చేసి, మనకు కావాల్సిన సమయానికి ఆటోమేటిక్‌గా పంపించే అవకాశం కలగనుంది. ప్రస్తుతం ఈ ఫీచర్‌ను కొందరు ఆండ్రాయిడ్ బీటా వినియోగదారులపై పరీక్షిస్తున్నారు. ఈ ఫీచర్‌తో టెక్స్ట్ మెసేజ్‌లు, లింకులు, ఫొటోలు, వీడియోలను 14 రోజుల ముందుగానే షెడ్యూల్ చేసుకోవచ్చు. ఉదాహరణకు.. పుట్టినరోజు శుభాకాంక్షలు అర్ధరాత్రి 12 గంటలకు పంపాలనుకుంటే ముందుగానే మెసేజ్ సిద్ధం చేసుకోవచ్చు. నిర్ణయించిన సమయానికి వాట్సాప్ ఆటోమేటిక్‌గా పంపిస్తుంది.

ఎలా షెడ్యూల్ చేయాలి?

ముందుగా చాట్‌లో మెసేజ్ టైప్ చేయాలి. ఫొటో లేదా వీడియోను కూడా జత చేయవచ్చు. ఆ తర్వాత సెండ్ బటన్‌ను కొద్దిసేపు నొక్కి ఉంచాలి. అప్పుడు తేదీ, సమయం ఎంచుకునే ఆప్షన్ కనిపిస్తుంది. వాటిని ఎంపిక చేసి షెడ్యూల్ చేయవచ్చు. ఒక మెసేజ్‌కు ప్రస్తుతం ఒక ఫొటో లేదా వీడియో మాత్రమే జత చేయగలరు. షెడ్యూల్ చేసిన మెసేజ్‌ను పంపేలోపు మార్చుకోవచ్చు. అవసరం లేకపోతే తొలగించవచ్చు కూడా. తొలగించిన విషయాన్ని అవతలి వ్యక్తి గుర్తించలేరు. గ్రూపుల్లో మెసేజ్ షెడ్యూల్ చేసిన సమయంలో సభ్యులుగా ఉన్నవారికే అది చేరుతుంది. ఆ తర్వాత గ్రూపులో చేరినవారికి ఆ మెసేజ్ అందదు. ఈ మెసేజ్‌లకు కూడా ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్ రక్షణ ఉంటుంది. అయితే, ఈ ఫీచర్ ఇంకా పరీక్షల దశలోనే ఉంది. అందరికీ ఎప్పటి నుంచి అందుబాటులోకి వస్తుందో వాట్సాప్ ఇంకా ప్రకటించలేదు.

బెంగళూరు పబ్‌లో రగడ..

ఏపీ ఐఏఎస్ అధికారిపై క్రిమినల్ కేసు?

బెంగళూరు పబ్‌లో పోలీసులతో వాగ్వాదానికి దిగిన ఏపీ ఐఏఎస్ అధికారి

అధికారి వికాస్ మర్మత్‌తో పాటు ఆయన స్నేహితులపై క్రిమినల్ కేసు నమోదు

సీఎం నియోజకవర్గం కుప్పం అభివృద్ధి ప్రాధికార సంస్థ పీడీగా బాధ్యతలు



అక్టోబర్ 13 రిపబ్లిక్ న్యూస్.
ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన యువ ఐఏఎస్ అధికారి వికాస్ మర్మత్ బెంగళూరులో తీవ్ర వివాదంలో చిక్కుకున్నారు. నగరంలోని ఓ పబ్‌లో పోలీసు విధులకు ఆటంకం కలిగించారన్న ఆరోపణలపై ఆయనతో పాటు ఆయన స్నేహితులపై అక్కడి పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పాటు, ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి వెళ్లగా, దీనిపై ఆయన తీవ్రంగా స్పందించి, పూర్తిస్థాయి విచారణ జరపాలని సీఎస్ ను ఆదేశించినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే, అక్టోబర్ 9వ తేదీ అర్ధరాత్రి దాటిన తర్వాత బెంగళూరు రెసిడెన్సీ రోడ్డులోని 'కావోర్ బార్ అండ్ రెస్టారెంట్'లో సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ (సీసీబీ) పోలీసులు తనిఖీలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా సమయం దాటినా పబ్ నడుపుతుండటంతో పాటు, వయసు నిర్ధారణ కోసం అక్కడ ఉన్న వారి ఐడీ కార్డులను పరిశీలిస్తున్నారు. ఆ సమయంలో అక్కడే స్నేహితులతో ఉన్న వికాస్ మర్మత్, పోలీసులతో వాగ్వాదానికి దిగినట్లు తెలుస్తోంది.మద్యం మత్తులో ఉన్న ఆయన, పోలీసులను దూషించడమే కాకుండా, వారిపై దాడికి ప్రయత్నించి విధులకు ఆటంకం కలిగించారని సీసీబీ ఇన్‌స్పెక్టర్ అరుణ్ సాలుంకే ఫిర్యాదు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారమయ్యాయి. ఇన్‌స్పెక్టర్ ఫిర్యాదు మేరకు కబ్బన్ పార్క్ పోలీస్ స్టేషన్‌లో వికాస్ మర్మత్‌తో పాటు ఆయన స్నేహితులు అభయ్, ఉదయ్ సింగ్, నితీష్, రోషన్‌లపై వివిధ సెక్షన్ల కింద కేసు (క్రైమ్ నం. 150/2026) నమోదు చేశారు.వికాస్ మర్మత్ 2019 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. ఆయన ప్రస్తుతం చిత్తూరు జిల్లాలోని కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (KADA) ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత నియోజకవర్గం కావడం గమనార్హం. ఉన్నత హోదాలో ఉన్న అధికారి ఇలాంటి వివాదంలో చిక్కుకోవడంపై ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ ఈ ఘటనపై విచారణ జరిపి నివేదికను సిద్ధం చేయనున్నారు. ఈ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది.